VISALAANDHRA Phone 376

ఉదయం

** Regd No. H. 203

విశాలాంధ్ర

702429

సంపుటి 16, సంచిక 219] విజయవాడ 1—11—1966 మంగళవారం [6 పేజీలు 10 పై.

విశాలాంధ్ర

చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరం	రు. 38 00	రు. 45 00
ఆరు మాసాలు	19 00	22 50
మూడు మాసాలు	9 75	11 25
ఒక మాసం	3 25	3 75

ఎక్కువ కాంతివంతమైనది
ఎక్కువ కాలం మన్నుతుంది
బెంగాల్ లాంపు

ఆంధ్రప్రదేశ్‌కు సోల్ ఎజెంట్లు
జి.ఎ.పరమేశ్వరం అండ్ కో.
బెంగాల్ హౌస్,
సైలాఫర్ హాస్పిటల్ రోడ్,
లకిడి కా పూల్, హైదరాబాద్.

పెక్కు నగరాలలో పౌరజీవితం బంద్

ఉక్కు ఫ్యాక్టరీ పోరాటం దావానలంలా ఆంధ్రావని అంతటికీ వ్యాప్తి

'నవంబరు 2 న ఆంధ్ర బంద్'-సమరసమితి పిలుపు

విజయవాడ, అక్టోబరు 31

ఆంధ్ర దేశంలోని ప్రధానమైన పట్టణాలన్నింటిలోను నేడు పౌరజీవితం పూర్తిగా స్తంభించిపోయినదని తాజావార్తలు తెలుపుతున్నాయి.

రైళ్ల రాకపోకలతోపాటు, బస్సు రవాణా, విమానసంధానాలుకూడా నేడు పూర్తిగా నిలిచి పోయాయి. అనేక పట్టణాలలో పరిస్థితి మహా తీవ్రంగా పుంది. పోలీసులు కాల్పులు, లాఠీచార్జీలు, బాష్పవాయు ప్రయోగం జరుపుతున్నట్లు వార్త లందు తున్నాయి.

విశాఖ పట్నంలో ఉక్కు ఫ్యాక్టరీ స్థాపన జరగాలనే ఆందోళనోద్యమం నేడు అనేక పట్టణాలకు దావానలంలాగా వ్యాపించింది. రాష్ట్రంలోని దాదాపు అన్ని పట్టణాలలోను, వ్యాపారం పూర్తిగా స్తంభించి పోయింది.

ఏమవరంలో నేడు జయప్రదంగా బంద్ జరిగింది. పౌరజీవితం యావత్తు స్తంభించి పోయింది. కళాశాలలు, హైస్కూళ్లు, దుకాణాలు, మొదలైన వన్నీ మూసివేశారు. ఆడేవిధంగా ఏలూరు, గుడివాడ, గుంటూరు తదితరచోట్ల పౌరకార్యకలాపాలన్నీ స్తంభించి పోయాయి. విజయవాడలో 20 వేల మంది విద్యార్థులు బ్రహ్మాండమైన ప్రదర్శన జరిపారు.

ఉక్కు ఫ్యాక్టరీ సమస్యపై కేంద్ర ప్రభుత్వ వైఖరికి ఆగ్రహావేశ పరివ్యాప్తులైన ప్రదర్శనలు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో రైల్వే, బస్ రవాణాలను పూర్తిగా స్తంభింపజేసినట్లు వార్తలు ధారావాహికంగా అందుతూనే ఉన్నాయి.

రైల్వే అధికారులు రైళ్ళ రాకపోకలను రద్దు చేసుకుంటూ ప్రకటనలు చేశారు. హైదరాబాద్ నుండి విశాఖపట్నం పోయే విమాన రవాణాను అధికారులు నిలిపివేశారు. విజయవాడనుండి ఆర్. టి. సి. బస్సు ప్రయాణాలుకూడా నిలిపివేస్తూ అధికారులు ప్రకటించారు.

రాజమండ్రిలో నేటి ఉదయాన విద్యార్థి

మిగతా 6 వ పేజీలో

ఆంధ్రుల కోర్కెను అంగీకరిస్తేనే దీక్షా విరమణ
శ్రీ అమృతరావు స్పష్టీకరణ

న్యూఢిల్లీ, అక్టోబరు 30

గత 16 రోజులుగా విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ సాధనకు దృఢ సంకల్పంతో నిరాహారదీక్ష సాగిస్తున్న శ్రీ అమృతరావు దీక్ష విరమించ వలసిందిగా ముఖ్యమంత్రిచేసిన విజ్ఞప్తికి సమాధానంగా టెలిగ్రామ్ పంపుతూ, "ఆంగ్ - అమెరికన్ నిపుణుల బృందం సిఫార్సుచేసినవిధంగా విశాఖలో ఉక్కు-ఫ్యాక్టరీ నిర్మాణానికి కేంద్రం అంగీకరిస్తే నేను ప్రారంభించిన ఆమరణ నిరాహార దీక్షను విరమించగలను" అని స్పష్టంచేశారు

ఈ టెలిగ్రామ్ ముఖ్యమంత్రికి నేడు ఢిల్లీలో అందజేయబడింది.

గుంటూర్‌లో ఉద్రిక్త పరిస్థితి

గుంటూరు, అక్టోబరు 31

గుంటూరులో నేడు పూర్తి హర్తాల్ జరిగింది. గిరాకెట్లు కాఫీకూడా ఎవరికీ లభ్యం కాలేదు.

సాయంత్రంవరకు ప్రశాంతంగా సాగిన హర్తాల్ పోలీసుల కవ్వింపు చర్యతో తీవ్ర పరిస్థితికి దారితీసింది.

పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు. ప్రదర్శనలు 18 మంది గాయపడ్డారు. దానితో కోపోద్రిక్తులైన ప్రదర్శనులు ఒక పోలీసుస్టేషన్‌ను తగులబెట్టారు.

గుంటూరులో పరిస్థితి మహా ఉద్రిక్తంగా పుంది.

సంజీవరెడ్డి విగ్రహ విధ్వంసం

విజయవాడ, అక్టోబరు 31

విజయవాడలోని ఏలూరుకాల్వ సమీపంలో ఉన్న కేంద్ర రవాణా మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి కంచు విగ్రహాన్ని విద్యార్థి ప్రదర్శకులు నేడు ముక్కలు ముక్కలు చేసి ఏలూరు కాల్వలో వేశారు.

ప్రభుత్వంలో శ్రీ సంజీవరెడ్డి విగ్రహంపై రంగు, వెల్ల, వెలకం చల్లి, అయనచేతిలో చీపురికట్టను పెట్టి 'సంజీవరెడ్డి డౌన్ డౌన్' అని హాస్యోగ్రమున్న నినాదాలమధ్య, హర్ష ధ్వానాల మధ్య తగులబెట్టారు.

విద్యార్థులు సంజీవరెడ్డి విగ్రహాన్ని క్రిందపడవేసి ముక్కలు ముక్కలు చేసి ఏలూరు కాల్వలో పడవేశారు.

20 వేలమంది విద్యార్థి ప్రదర్శకుల సమక్షంలో శ్రీ సంజీవరెడ్డి విగ్రహాన్నిఎగగొట్టుట జరిగింది.

మాజీ ఉక్కుమంత్రి అయిన శ్రీ సంజీవరెడ్డి కంచు విగ్రహాన్ని 1964 లో గుంటూరులో ఏ.ఐ.సి.సి. సభ సందర్భంగాకాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కామరాజ్ ఆవిష్కరించారు.

విగ్రహ ప్రతిష్ఠాపన సమయంలో పట్టణంలో పెద్ద వ్యతిరేకత వచ్చింది.

మొన్నమొన్నటలో ఈ విగ్రహాన్ని కే. లాల్‌బహదూర్‌శాస్త్రి ఆవిష్కరించిన వేదిక ఉంటూ ఎట్టిన ప్రదేశంలో పడ్డవేదిక చేసిన మీదట ఆయన తన ప్రయత్నాన్ని ఎరమించుకొన్నాడు.

శ్రీ సంజీవరెడ్డి విగ్రహాన్ని పగలగొడుతున్నంతసేపు వేలాది విద్యార్థి ప్రదర్శకులు 'సంజీవరెడ్డి డౌన్ డౌన్' అని తిట్టుచూ వీక్షకులిల్లేట్లుగా నినాదాలు చేశారు.



విజయవాడలో సంకల్పసిద్ధులైన విద్యార్థులు

విజయవాడలో కాల్పులు

7 గురు మృతి: అనేక మందికి గాయాలు

విజయవాడ అక్టోబరు 31

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ సాధనకు ఆందోళన చేస్తున్న ప్రదర్శకులపై పోలీసులు నేడు విజయవాడలో మూడు చోట్ల కాల్పులు జరిపి, ఏడు నిండుప్రాణాలను తీసినట్లు అనధికార వార్తలు తెలుపుతున్నాయి. అనేకమంది కాల్పులలో గాయపడి పుంటారు.

గాంధీనగర్ రైలు మిల్లు ప్రాంతంలో జరిగిన కాల్పులలో ఒక వ్యక్తి అక్కడికక్కడే మరణించాడు ఏలూరు రోడ్డు సెంటరులో జరిగిన కాల్పులలో గాయపడిన మరొకరు ఆసుపత్రిలో పరణించారు

సంబరు 3 టౌన్ పోలీసు స్టేషన్‌సమీపంలోజరిగిన పోలీస్ కాల్పులలో నలుగురు చనిపోయినట్లు తాజావార్త. ఈ అనధికార వార్తలను పోలీసులు ధ్రువీకరించ నిరాకరిస్తున్నారు

విజయవాడలో పోలీసులు ప్రదర్శకుల గుంపులను గురిచూసి, కాల్పులు జరుపుతున్నట్లు తెలుస్తున్నది.

ఏలూరుపోస్టు సెంటరులో ఎలబడిన ఒక సవిన్ స్కెచ్‌కు ప్రజలను హతమార్చుతూ మరి ప్రలాపిస్తున్నట్లు మా ప్రత్యేక విలేకరి తెలుపుతున్నారు.

విచ్చలవిడిగా కాల్పులు

'విశాలాంధ్ర' ప్రత్యేక విలేకరి ఇలా తెలుపుతున్నారు:

ఆసుపత్రిలో 15 మంది క్షతగాత్రులను చేర్చారు. వీరిలో తొమ్మిది, పది సంవత్సరాల పిల్లలు ఇద్దరు వున్నారు.

రిక్షాలోనుంచి దిగుతున్నవ్యక్తి ఒకరు, కొట్టు మూసివేసుకుంటున్నవ్యక్తి మరొకరు పోలీసు కాల్పులకు గురియై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వారు చెప్పుకున్న కథనం ప్రకారం పోలీసులు విచ్చలవిడిగా కాల్పులు సాగించినట్లు తెలుస్తున్నది.

పట్టణమంతా చుట్టుముట్టి కాల్పులు జరిపినట్లు తెలుస్తున్నది.

కేంద్ర ప్రభుత్వం ఆంధ్ర తాకిచేస్తున్న అన్యాయం, ఆ అన్యాయాన్ని చూసి సహిస్తున్న కేంద్ర ఆంధ్ర మంత్రులపైన, రాష్ట్ర ప్రభుత్వం పైన ప్రజలలో క్రోధాగ్ని జ్వాలలు మిన్నుముట్టుతున్నాయి.

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ కోసం శాంతియుతంగా ఆందోళన సాగిస్తున్న విజయవాడ విద్యార్థులను పోలీసులుకొందరు స్వార్థపర వర్గాల వారు రెచ్చగొట్టడంతో నేటి మధ్యాహ్నానికి పరిస్థితి అదుపు తప్పింది.

గవర్నుపేట ఏలూరుపోస్టు సెంటరులో పోలీసు లాఠీచార్జీ జరపడం, గవర్నుపేట సెంటరులో ఒక సోడాబొట్టు వ్యాపారి ప్రదర్శనులపై సోడాబుడ్డులు విసరడంవంటి కవ్వింపు చర్యలు తీవ్ర పరిణామాలకు దారి తీశాయి.

పోలీసులు రైలు స్టేషనుపద్ద ప్రజా సామూహిక సమావేశాన్ని చెదర గొట్టడానికి 10 రౌండ్లు గాల్లోకి పేల్చారు. తదుపరి ఏలూరుపోస్టు సెంటరులో ప్రదర్శకులపై పోలీసులు కాల్పులు జరిపారు. ఆ కాల్పులలో కనీసం నలుగురు తీవ్రంగా గాయపడ్డట్లు తెలుస్తున్నది. నేలపై పడిపోయిన వారిని పోలీసులు ఎక్కడికో తరలించారు. వారి పరిస్థితి ఏమి ఉన్నదో తెలియదు.

పోలీసుల ఏలూరుపోస్టు సెంటరులో లాఠీచార్జీ జరపగానే, చెల్లాచెదురయిన ప్రదర్శనులు ప్రదర్శనకే వున్న సంబరు 3 టౌన్ పోలీసుస్టేషన్‌కు చెర్చారు. ఆ స్టేషన్‌లో ఏకాకులుగా వున్న పోలీసులపై ప్రదర్శకులు రాళ్ళు విసరడంతో పోలీసులు కాల్పులు జరిపారు. ఈ కాల్పులలో నలుగురు మరణించారు.

(మిగతా 6 వ పేజీలో)

విజయవాడ, అక్టోబరు 31

రాష్ట్రంలో ఏర్పడిన అసాధారణపరిస్థితి దృష్ట్యా ఇదివరకు ప్రకటించినట్లు నవంబరు 16 న కాక, నవంబరు 2 న అనగా బుధవారం, ఆంధ్రప్రదేశ్ బంద్‌ను నిర్వహించి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపట్ల ప్రజానీకం తన తీవ్ర నిరసనను తెలియ జేయవలసిందిగా రాష్ట్ర ప్రజా సమరసమితి కన్వీనర్లు శ్రీ నీలం రాజశేఖరరెడ్డి, శ్రీ నండూరి ప్రసాదరావు, శ్రీ తుమ్మలచౌదరి గార్లు నేడిక్కడ ప్రకటించారు.

ఆ ప్రకటనలో ఇలా ఉంది:

నవంబరు 16 వ తేదీన "ఆంధ్రప్రదేశ్ బంద్" జరుపవలసిందిగా లోగడ పిలుపు యిచ్చాం. ధరల పెరుగుదలవల్ల, ప్రజా జీవితం దుర్భరం కావడానికి హేతువైన ప్రభుత్వ విధానాలపట్ల తీవ్ర అసంతృప్తి తెలియబర్చడంకోసం ఈ బంద్‌ను సంకల్పించాం. విశాఖలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం చాలనే నినాదం కూడా బంద్ కోర్కెల్లో ముఖ్యమైనది.

ఇంతలో ఆంధ్రదేశమంతటా ఆందోళనకర పరిస్థితి ఏర్పడింది. ఫలితంగా ఉక్కు ఫ్యాక్టరీ నిర్మించాలన్న ఆంధ్రప్రజా కాంక్షను వ్యక్తంచేస్తూ అమరణ నిరాహారదీక్ష శ్రీ అమృతరావు ఆమరణ నిరాహారదీక్ష ఆరంభించి 17 రోజులయింది. ఇంతమహా జేజేలు, ఇంత ఆందోళన జరుగుతున్నా ప్రభుత్వం నిర్లక్ష్యంగా మొండికేసివుంది. ఆంధ్రదేశం అట్టుడుకినట్లు పుకిలిపోతూంది, ముఖ్యంగా విద్యార్థిలోకం ఆవేదనభరితమైన దీక్షతో ఉక్కు ఫ్యాక్టరీ కావాలని ముందుకు సాగిపోతూంది, ఇది ఎంతైనా ప్రశంసనీయం.

ఆందువలన నవంబరు 16 వ తేదీన సంకల్పించిన ఆంధ్ర ప్రదేశ్ బంద్‌ను నవంబరు 2 వ తేదీనే జరపాలని నిర్ణయించాము. ఓటూరా, వాడవాడా బంద్ కమిటీలు సమర సమితులు, తక్షణం కార్యరంగంలోకి దూకి ఆంధ్ర ప్రజల వాంఛలను వ్యక్తీకరిస్తూ బంద్‌ను జయప్రదంచేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము. వ్యవసాయ, తక్కువ పూర్వమయినవారు ఎక్కడి కక్కడే ఎందుకు సకల సన్నాహాలు చేసి సంఘాలుగా బంద్ జరిగేటట్లు ఎల్లవేళ దీక్ష వహించాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ప్రత్యేకించి కార్మికులు, (శమజీవులు, విద్యార్థులు, వ్యాపార వర్తకులు దృఢ సంకల్పంతో బంద్‌ను జయప్రదం చేయడానికి తక్షణంవానిక వహించాలని కోరుతున్నాం.

ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి ప్రకటన

ఆంధ్రప్రదేశ్ బంద్‌ను జయప్రదం చేయవలసిందిగా కోయూ ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ రాజేశ్వరరెడ్డి ఈ క్రింది ప్రకటన చేశారు:

చరిత్ర పురావృత్తం అవుతున్నది. ఆంధ్రరాష్ట్ర స్థాపనకై జరిగిన పోరాటం వంటిదే విశాఖ ఉక్కు కర్మాగార స్థాపనకై అవసరం అయింది. అమరజీవి పొట్టి శ్రీరాములు వచ్చినే నేడు శ్రీ అమృతరావుగారి దీక్ష ఆంధ్రప్రజలను తీవ్రపరిచింది. విద్యార్థిలోకం ముందుండి పోరాడుతున్నది.

అందువల్ల 16 వ తేదీన జరగనున్న ఆంధ్రబంద్ కార్యక్రమం నవంబరు 2 వ తేదీనే జరగాలని సమరసమితి పిలుపునిచ్చింది. సమరసమితికోర్కెలలో విశాఖ ఉక్కు-ఫ్యాక్టరీ బాగా అత్యంత ప్రధానమైన కోర్కె. అందువల్ల ఈ పోరాటాల నమ్మేళన అవసరం అయింది.

ఆంధ్రప్రజలందరూ ఈ పిలుపును అందుకోవాలి కార్మికులు, విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారస్థులు అందరూ హర్తాళ్ళను బంద్‌ను జయప్రదం చెయ్యాలి. కమ్యూనిస్టుపార్టీ నాయకులూ, కార్యకర్తలు ఇదే నేటి శక్తిని కర్తవ్యంగా భావించి ఈ పోరాటంలో ముందుండి నడపాలి. వ్యవధి ఎక్కువలేదు కాన, అన్ని కమిటీలు, శాఖలు తమంతట తామే కదలాలి.

రైళ్ళ రాక పోకలు బంద్

విజయవాడ, అక్టోబరు 31

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ నాదరసు శ్రీఅమృతరావు నిరాహారదీక్ష ప్రారంభించి, 16 రోజులు మించినప్పటికీ, ఆయన ఆరోగ్య పరిస్థితి గమనించదగ్గ విధంగా క్షీణిస్తున్న కేంద్ర ప్రభుత్వం అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరించటంతో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో నేలాని విద్యార్థులు క్రోధావేశంతో రైలు స్టేషన్లవద్ద గుమిగూడి ఎక్కడి కక్కడ రైళ్ళను ఆపివేస్తున్నట్లుగా వార్తలందుతున్నాయి. దక్షిణ కేంద్ర రైల్వేమండలిలోని ముద్రాసు-విజయవాడ - వాల్తేర్ సెక్షన్లలోని రైళ్ళ రాకపోకలు నేడు పెద్దఎత్తులో మహా ఎక్కడి వక్కడ ఆగిపోయాయి,

'గూతకల్, పుదిపేట్టం, ముద్రాసు, వాల్తేరు సెక్షన్లో ప్రయాణించే రైళ్ళనన్నింటిని తిరిగి ప్రకటించేంతవరకు విరిపివేయ బడి వుంటాయి' అనే నోటీసుబోర్డును విజయవాడ రైల్వే స్టేషనులో వ్రేలాడగట్టారు.

విజయవాడ నుండి, ధన్బా, కలకత్తా-మద్రాసులకు వెళ్ళే రైళ్ళ నన్నింటినీ రద్దుచేశారు.

గూడూరు, వాల్తేరు సెక్షన్లలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితి నెలకొని ఉన్న కారణంగా, ముద్రాసు నుండి హౌరా, ఢిల్లీ, హైదరాబాద్, తదితర ప్రాంతాలకు వెళ్ళే వివిధ రైళ్ళను రద్దు చేస్తున్నట్లు ముద్రాసులో నేడు రైల్వే అధికారులు ప్రకటించారు.

విజయనగరం, విశాఖపట్టణం రైల్వే స్టేషన్లపై వేలాదియువకులు దాడిచేసి, రైల్వే కార్యాలయాలు సన్నుండినీ బలవంతంగా మూయించివేసినట్లు అధికారులు వత్రికా ప్రకటన చేశారు.

హైదరాబాద్‌లో విద్యార్థులపై బాష్పవాయువు

ఆర్టురికిపైగా గాయాలు: ఆర్. టి. సి. సర్వీసు ఆపివేత

హైదరాబాద్, అక్టోబరు 31

నేడిక్కడ సికింద్రాబాద్-రైల్వే స్టేషన్ ఎదుట గుమిగూడిన విద్యార్థులపైనా, ఇతరులపైనా పోలీసులు లాఠీచార్జీచేసి, బాష్పవాయువు ప్రయోగించారు ఫలితంగా అర్ధరికిపైగా గాయపడ్డారు.

విశ్వవిద్యాలయ స్వతంత్ర ప్రతిపత్తిని పరిరక్షించేందుకై ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థులు అధ్యాపకులు నేడు మూడవరోజూవా సమ్మె పోరాటాన్ని సాగిస్తున్నారు.

సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌ను ఎదురుగా వున్నమహారాజాలు కొన్ని ధ్వంసమైపోయాయి. ట్రక్కురోడ్డును పెద్దాబజార్ వద్దయింబనీ, కొన్ని కార్లు, లారీలు సహా ప్రదర్శనుల ఆగ్రహావేశాలకు గురియ్యాయని పోలీసు అధికారులు ఆరోపిస్తున్నారు.

హైదరాబాద్, సికింద్రాబాద్‌లలోని సుమారాలు, షాపులు మూసివేయబడ్డాయి

ఆర్. టి. సి. బస్సు సర్వీసులు నిలిపివేయబడింది. ఆర్.టి.సి బస్సులు కొన్ని విద్యార్థుల ఆగ్రహావేశాలకుగురై నష్టపడినట్లు అధికారులు చెప్తున్నారు.

యూనివర్సిటీ ఆవరణలో ఒక బస్సును విద్యార్థులు ధ్వంసంచేశారని మరో బస్సును కాచిగూడా స్టేషన్‌నుండి యూనివర్సిటీకి తీసుకొని వెళ్ళారని అధికారులు చెప్తున్నారు.

5 వేలమంది యువకులు సికింద్రాబాద్ స్టేషన్‌లో ప్రవేశించి, రైల్వే ఆస్తి పాస్తులకు నష్టంకల్గించాలని ప్రయత్నించారు. దానిపై పోలీసులు బాష్పవాయువు ప్రయోగించవలసి వచ్చిందంటూ, పోలీసుల కవ్వింపు చర్యను నమర్థిస్తూ పోలీస్ కమిషనర్ శ్రీ ప్రక్షాద్‌సింగ్ ఒక ప్రకటన చేశారు.

విద్యార్థులు ఎక్కడికక్కడ ఆర్.టి.సి. బస్సులను అడ్డుకొని తమ స్వాధీనంలోకి తీసుకొని, యూనివర్సిటీకి పట్టణంలో తిరిగేందుకు ఉపయోగించుకుంటున్నారని అధికారులు ఆరోపిస్తున్నారు.

జంటనగరాల్లో అక్కడక్కడా కొన్ని పాకశాలలను నేటి ఉదయం తెరవనప్పటికి, నగ

(మిగతా 6 వ పేజీలో)

ఇందిరాగాంధీతో ముఖ్యమంత్రి చర్చలు

న్యూఢిల్లీ, అక్టోబరు 30

విశాఖలో ఉక్కుఫ్యాక్టరీ స్థాపన విషయమై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, ప్రధాని ఇందిరా గాంధీని కలుసుకొని యీ రోజు 1½ గంటలసేపు సంభాషణలు జరిపారు

ఈ చర్చలలో వ్రత్త ఆహార మంత్రి గా., ఇనుపరసు ఉక్కుశాఖ మంత్రిగాను వున్న ఆహార మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యంగారా పాల్గొన్నారు.

తిరిగి రేపు బ్రహ్మానందరెడ్డి ప్రధాని మంత్రిని కలుసుకుంటారు.

ప్రధానితో చర్చలు జరిపి, ఆంధ్ర అతిథిభవనానికి ముఖ్యమంత్రి తిరిగివచ్చిన తరువాత 18 రోజులుగా నిరాహారదీక్ష జరుపుతున్న అమృతరావు వంటి టెలిగ్రామ్ అందజేయబడింది.

ప్రధానాకాశ మంత్రి ఆరోక్ మెహతా ఇనుము-ఉక్కు శాఖమంత్రి శ్రీ డి. యస్. సింగ్‌లను రేపు బ్రహ్మానందరెడ్డి కలుసుకుంటారు. తిరిగివేసే ప్రధానిని కలుసుకున్న తరువాత రాత్రిబండి ఎక్కడానికి ముఖ్యమంత్రి బేగంపేట విమానాశ్రయానికి వెళ్ళుతారు.

మనిషికి-మనసు-మక్కువ-సహజం
భార్యగా-భాగంపంచుకోలేని-
నిర్భాగ్యురాల్నేకావ్చుబ్రతికున్నాళ్ళు
సౌభాగ్యవతిగాజీవించడానికి-
నోచుకోలేదా! భర్తబ్రతికి-
యుండగావిధి విధవరాల్నిచేసింది.
ఇందుకు నే చేసిన పాపం ఏమిటి?

డాక్టర్ ఆనంద్ మూసి నిర్ణయించండి

రాయలసీమ్స్

విశాలాంధ్ర

అగ్నికి ఆజ్యం

యావత్ ప్రజానీకాన్ని ఆందోళన పరచే సమస్యల పట్ల సానుభూతి పూర్వకమైన వైఖరి ప్రదర్శించటం, ప్రజాతంత్ర వ్యవస్థలో పాలకుల ప్రథమ ధర్మం అపహాస్యం చేయకుండా ఉండటం కనీస బాధ్యత.

ప్రజాశిక్షా మంత్రి అశోక్ మెహతాకు ఈ కనీస గుర్తింపు కూడా లేదు.

"నిరాహార దీక్షలతో పబ్లిక్ రంగంలో నిర్మించే పరిశ్రమల స్థలాలను నిర్ణయించితే ఆర్థిక సౌలభ్యం అనే విషయాన్ని పరిశీలించడానికే ఆస్కారం ఉండద"ని శ్రీ మెహతా విశాఖ ఉక్కు-ఫ్యాక్టరీ స్థాపనకై జరుగుతున్న ఆందోళనను అపహాస్యంచేయటం ఈఅల్ప బుద్ధికి తార్కాణం. అంతేకాదు, అగ్నికి ఆజ్యం పోసినట్లు ఆంధ్ర ప్రజానీకాన్ని రెచ్చగొట్టేందుకు ఆడిన అసందర్భ ప్రలాపం.

వాస్తవం ఏమిటి?

విశాఖలో ఐదవ ఉక్కు-ఫ్యాక్టరీని ఏర్పరచటం, సాంకేతికంగా, ఆర్థికంగా ఎంతో ప్రయోజనకరమని ఆంగ్లో అమెరికన్ కన్సార్టియంకు చెందిన నిపుణుల సంఘం సుదీర్ఘ పరిశీలనానంతరం నిర్ణయించింది.

ముడి సరుకు లభించే ప్రాంతానికి దగ్గరగా ఉండటం, రేవు పట్టణమైనందున విదేశాలనుండి యంత్రాల దిగుమతికి ప్రత్యేక సౌలభ్యం ఉండటం మొదలైన సాంకేతిక కారణాలను నిపుణుల సంఘం పేర్కొన్నది. కనుక హాస్పేట, గోవా, విశాఖపట్నం, సేలం, బైలదిల్లా, నైవేలీ అను ఆరింటిలోను, విశాఖపట్నంలో అయిదో ఉక్కు ఫ్యాక్టరీని స్థాపించటమే లాభకరమని తెలియజేసిరిది. రెండు లేక మూడు చిన్న ఫ్యాక్టరీలను స్థాపించేకంటే, ఒకే పెద్ద ఫ్యాక్టరీని స్థాపించటం ఆర్థికంగా లాభకరమనికూడా తెలియజేసింది.

ఈ నివేదిక వెల్లడై ఏడాదికి పైగా ఐంది. ఆ నివేదిక సిఫార్సులను అమలు చేయాలని కోరేందుకే నేడు ఆంధ్ర ప్రజానీకం అంతా ఆందోళన చేస్తున్నది.

కనుక నేడు జరుగుతున్న నిరాహార దీక్షలు, ఆందోళనలు, సాంకేతిక పరిశీలనా ఫలితాలకు పోటీగానో, ప్రత్యామ్నాయంగానో జరుగుతున్నవి కావు. సాంకేతిక నిపుణుల సిఫార్సులను అమలు జరిపించేందుకే జరుగుతున్నాయి అవి అమలు జరగకుండా అడ్డుకొంటున్న కొన్ని దుష్ట రాజకీయ శక్తులకు వ్యతిరేకంగా మాత్రమే ఉద్దేశించబడ్డాయి.

ఈ మాత్రం సమాచారం శ్రీ అశోక్ మెహతాకు తెలియదని అనుకోలేముగదా? తెలిసి తెలిసి వాస్తవాలను మరుగు పరచటానికి మాత్రమే శ్రీ మెహతా ప్రయత్నిస్తున్నారు.

కేంద్రంలోని కొందరు నాయకులు ఆంధ్రపట్ల ఈవిధమైన విషపూరిత వైఖరిని ప్రదర్శిస్తున్నందుననే, నేడీ సమస్యను ప్రజాందోళనద్వారా తప్ప మరొక విధంగా పరిష్కరించలేమనే నిర్ణయానికి ఆంధ్రప్రజ వచ్చింది.

అంగ్లో అమెరికన్ కన్సార్టియం నిపుణుల నివేదిక వెలువడిన మర్నాటి నుండి, ఈ సిఫార్సులను ఎలా బుట్టదాఖలు చేయవచ్చునా అనే ప్రయత్నం కేంద్రంలో ఒక వర్గం చేస్తూనే ఉంది.

విశాఖపట్టణం సముద్ర తీరంలో ఉన్నందున, యుద్ధ పరిస్థితి ఏర్పడితే, ఫ్యాక్టరీకి ప్రమాదమని కొంతకాలం, ముడి సరుకు లభించే ప్రాంతానికి బైలదిల్లా మరింత దగ్గర గనుక, అక్కడే ఎందుకు ఫ్యాక్టరీని స్థాపించరాదని మరికొంతకాలం, ఏవేవో వాదనలు చేశారు. చివరకు ఇవన్నీ వదలి ఆంధ్ర, మైసూరు, మద్రాసు రాష్ట్రాల కాంగ్రెసు నాయకులను ముగ్గురినీ సంతృప్తి పరచాలనే దోరణితో, విశాఖ ఉక్కు-ఫ్యాక్టరీని మూడు ముక్కలు చేయాలనే సూచనను కాంగ్రెసు అధ్యక్షులు కామరాజ్ బైటపెట్టారు. నాటినుండీ కేంద్ర కాంగ్రెసు నాయకత్వం, ముఖ్యంగా ప్రధాని ఇందిరాగాంధి విశాఖ ఉక్కు-ఫ్యాక్టరీ స్థాపన ఆసాధ్య మంటూ ప్రకటనలు చేయసాగింది.

మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి ఆంధ్ర ప్రజలకు బహిరంగసభలలో ఇచ్చిన వాగ్దానాలను బాహాటంగా బుట్టదాఖలు చేసింది.

ఆంధ్ర ప్రయోజనాలకు న్యాయంగా ఇంత పెద్ద రాజకీయ కుట్ర జరుగుతున్నందునే, దానిని ఓడించేందుకు నేడు ఆంధ్ర ప్రజానీకం రంగంలోకి దిగింది.

ఆంధ్రప్రజలను రెచ్చగొట్టిన వారెవరైనా ఉంటే, వారు కేంద్ర ప్రభుత్వంలోనే ఉన్నారు నిరాహారదీక్షలను అపహాస్యం చేస్తూ, అగ్నికి ఆజ్యం పోస్తున్న శ్రీ అశోక్ మెహతా అందులో ముఖ్యుడు.

లేనిపోని ప్రతిష్ఠలకు ప్రాకులాడక, విశాఖలో ఐదో ఉక్కు-ఫ్యాక్టరీ స్థాపనకు అంగీకరిస్తూ కేంద్రం నిర్ద్వంద్వంగా ప్రకటించటం ఒక్కటే ఇక ఈ సమస్యను పరిష్కరించే మార్గం. అట్టిప్రకటన మాత్రమే ఆంధ్ర ప్రజలను తృప్తి పరచగలదు.

ఆంధ్రప్రదేశ్ బంద్

నవంబరు 2 వ తేదీన, అనగా రేపే ఆంధ్రప్రదేశ్ బంద్ జరపవలసిందిగా ప్రదేశ్ ప్రజాసమర సమితి పిలుపిచ్చింది. ఈ పిలుపును ఆంధ్ర ప్రజానీకం జయప్రదం చేస్తుందని మా సంపూర్ణ విశ్వాసం.

విశాఖలో ఉక్కు ఫ్యాక్టరీ యావదాంధ్ర ప్రజల జాతీయ వాంఛ. తత్ సాధనకై శ్రీ అమృతరావు 17 రోజులుగా నిరాహారదీక్ష సాగిస్తున్నారు. ఈ కోర్కె వెనుక నేడు రాష్ట్ర మంతా సమీకృతమైంది. పెక్కు పట్టణాలలో ఇప్పటికే సంపూర్ణ హర్తాళ్ళు. బంద్‌లు ప్రారంభమైనాయి. అయిదో ఉక్కు ఫ్యాక్టరీని స్థాపించటమే లాభకరమని తెలియజేసిరిది. రెండు లేక మూడు చిన్న ఫ్యాక్టరీలను స్థాపించేకంటే, ఒకే పెద్ద ఫ్యాక్టరీని స్థాపించటం ఆర్థికంగా లాభకరమనికూడా తెలియజేసింది.

ఈ నివేదిక వెల్లడై ఏడాదికి పైగా ఐంది. ఆ నివేదిక సిఫార్సులను అమలు చేయాలని కోరేందుకే నేడు ఆంధ్ర ప్రజానీకం అంతా ఆందోళన చేస్తున్నది.

కనుక నేడు జరుగుతున్న నిరాహార దీక్షలు, ఆందోళనలు, సాంకేతిక పరిశీలనా ఫలితాలకు పోటీగానో, ప్రత్యామ్నాయంగానో జరుగుతున్నవి కావు. సాంకేతిక నిపుణుల సిఫార్సులను అమలు జరిపించేందుకే జరుగుతున్నాయి అవి అమలు జరగకుండా అడ్డుకొంటున్న కొన్ని దుష్ట రాజకీయ శక్తులకు వ్యతిరేకంగా మాత్రమే ఉద్దేశించబడ్డాయి.

ఈ మాత్రం సమాచారం శ్రీ అశోక్ మెహతాకు తెలియదని అనుకోలేముగదా? తెలిసి తెలిసి వాస్తవాలను మరుగు పరచటానికి మాత్రమే శ్రీ మెహతా ప్రయత్నిస్తున్నారు.

కేంద్రంలోని కొందరు నాయకులు ఆంధ్రపట్ల ఈవిధమైన విషపూరిత వైఖరిని ప్రదర్శిస్తున్నందుననే, నేడీ సమస్యను ప్రజాందోళనద్వారా తప్ప మరొక విధంగా పరిష్కరించలేమనే నిర్ణయానికి ఆంధ్రప్రజ వచ్చింది.

అంగ్లో అమెరికన్ కన్సార్టియం నిపుణుల నివేదిక వెలువడిన మర్నాటి నుండి, ఈ సిఫార్సులను ఎలా బుట్టదాఖలు చేయవచ్చునా అనే ప్రయత్నం కేంద్రంలో ఒక వర్గం చేస్తూనే ఉంది.

విశాఖపట్టణం సముద్ర తీరంలో ఉన్నందున, యుద్ధ పరిస్థితి ఏర్పడితే, ఫ్యాక్టరీకి ప్రమాదమని కొంతకాలం, ముడి సరుకు లభించే ప్రాంతానికి బైలదిల్లా మరింత దగ్గర గనుక, అక్కడే ఎందుకు ఫ్యాక్టరీని స్థాపించరాదని మరికొంతకాలం, ఏవేవో వాదనలు చేశారు. చివరకు ఇవన్నీ వదలి ఆంధ్ర, మైసూరు, మద్రాసు రాష్ట్రాల కాంగ్రెసు నాయకులను ముగ్గురినీ సంతృప్తి పరచాలనే దోరణితో, విశాఖ ఉక్కు-ఫ్యాక్టరీని మూడు ముక్కలు చేయాలనే సూచనను కాంగ్రెసు అధ్యక్షులు కామరాజ్ బైటపెట్టారు. నాటినుండీ కేంద్ర కాంగ్రెసు నాయకత్వం, ముఖ్యంగా ప్రధాని ఇందిరాగాంధి విశాఖ ఉక్కు-ఫ్యాక్టరీ స్థాపన ఆసాధ్య మంటూ ప్రకటనలు చేయసాగింది.

మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి ఆంధ్ర ప్రజలకు బహిరంగసభలలో ఇచ్చిన వాగ్దానాలను బాహాటంగా బుట్టదాఖలు చేసింది.

ఆంధ్ర ప్రయోజనాలకు న్యాయంగా ఇంత పెద్ద రాజకీయ కుట్ర జరుగుతున్నందునే, దానిని ఓడించేందుకు నేడు ఆంధ్ర ప్రజానీకం రంగంలోకి దిగింది.

ఆంధ్రప్రజలను రెచ్చగొట్టిన వారెవరైనా ఉంటే, వారు కేంద్ర ప్రభుత్వంలోనే ఉన్నారు నిరాహారదీక్షలను అపహాస్యం చేస్తూ, అగ్నికి ఆజ్యం పోస్తున్న శ్రీ అశోక్ మెహతా అందులో ముఖ్యుడు.

లేనిపోని ప్రతిష్ఠలకు ప్రాకులాడక, విశాఖలో ఐదో ఉక్కు-ఫ్యాక్టరీ స్థాపనకు అంగీకరిస్తూ కేంద్రం నిర్ద్వంద్వంగా ప్రకటించటం ఒక్కటే ఇక ఈ సమస్యను పరిష్కరించే మార్గం. అట్టిప్రకటన మాత్రమే ఆంధ్ర ప్రజలను తృప్తి పరచగలదు.

నవంబరు 1న కేరళ విద్యార్థుల నిరసన ప్రదర్శనలు

కాసర్‌గోడ్ సమస్యపై

కాలికట్, అక్టోబరు 30

కాసర్‌గోడ్ సరిహద్దు వివాదాన్ని తిరిగి పరిశీలించటకు ఏకవ్యక్తి కమిషన్‌ను నియమించటకు కేంద్ర ప్రభుత్వం చేసిన నిర్ణయానికి వ్యతిరేకంగా కేరళలోని అన్ని విద్యా సంస్థల విద్యార్థులు నవంబరు 1 వ తేదీ తమ తరగతులను బహిష్కరించాలని, ప్రదర్శనలు జరపాలని, కేరళ విద్యార్థి కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. హరిహరన్ విద్యార్థి లోకాన్ని కోరారు.

మాతృభూమి పత్రిక ప్రధాన సంపాదకులు శ్రీ కె. పి. కేశవ మీనన్ కోరికపై కేరళ బంద్‌ను వాయిదా వేయటకు శుక్రవారం ఎర్నాకుళంలో జరిగిన రాష్ట్ర విద్యార్థి కాంగ్రెసు కార్యవర్గం నిర్ణయించిందని హరిహరన్ తెలియజేశారు.

కాసర్‌గోడ్ మునిసిపాలిటీ ప్రాంతంలో అక్టోబరు 17 వ తేదీనుంచి అమలులోనున్న 144 వ సెక్షన్‌ను రద్దుచేయాలని, ప్రభుత్వ కార్యాలను తిరిగి ప్రారంభించటకు ప్రభుత్వం తగువర్యాలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరాడు.

లక్నోలో కళాశాలలు మూసివేత

లక్నో, అక్టోబరు 30

లక్నోలోని కళాశాలలు, పాఠశాలలు నిరవధికంగా మూసివేయుటను ఆమోదించినట్లు జిల్లాపాఠశాలల ఇనస్పెక్టరు ఈ రోజు ఒక ప్రకటన విడుదల చేశారు.

విద్యా సంస్థల మూసివేతకుగల కారణం మేమిటో ఆ ప్రకటన తెలియ జేయలేదు. అన్ని పాఠశాలు కళాశాలు నిన్నటి నుంచే మూసివేయబడి వున్నవి.

విశాఖలోనే ఉక్కు ఫ్యాక్టరీ ఎందుకు?

ఆంగ్లో-అమెరికన్ కన్సార్టియమ్ నివేదికలో చెప్పిన అంశాలు

విశాఖలోనే ఉక్కు ఫ్యాక్టరీని నిర్మించాలన్న ఆంధ్ర ప్రజల మహోద్యమానికి ఆధారం ఏమిటి? మూడు పంచవర్ష ప్రణాళికలలో ఆంధ్రకు ప్రభుత్వ రంగంలో ఒక్క భారీ పరిశ్రమకూడా దక్కకుండా కేంద్రం చేసింది ప్రాంతీయ సమానాభివృద్ధికి తిలోదకాలిచ్చింది. కేంద్రంలో తిష్ఠవేసుకొని కూచున్న రాష్ట్రీయ దురభిమానులు ఆంధ్రకు అడుగడుగునా అన్యాయాలు చేస్తూ వచ్చారు. అట్టి పరిస్థితుల్లో ఆంగ్లో అమెరికన్ కన్సార్టియమ్ నిపుణుల సంఘం విశాఖపట్నమే అయిదవ ఉక్కు ప్యాక్టరీని నిర్మాణానికి అన్ని విధాలా అనువైన స్థలమని నిర్ధారణ చేసింది.

ఆనాటి నివేదికలోని ముఖ్యాంశాలను పాఠకుల జ్ఞాపకార్థం దిగువ ఇస్తున్నాం.

విశాలాంధ్ర దిన పత్రిక 1965 జులై 4

"ఐదో ఉక్కు కర్మాగార స్థాపనకు విశాఖపట్నమే అన్నివిధాలా అనువైన స్థలమని ఆంగ్లో-అమెరికన్ కన్సార్టియం తన నివేదికలో సూచించింది. ఈ నివేదిక అంశాలు అధికార పూర్వకంగా నేడు వెల్లడైనాయి.

కన్సార్టియం తన నివేదికను 1965 జూన్ 25 వ తేదీన ప్రభుత్వానికి సమర్పించింది.

సముద్ర రేవు ప్రాంతాలలో విశాఖపట్నం ఉత్తమమైనదని తెలియజేసి, నిపుణుల సంఘం తీర ప్రాంతాలలో ప్యాక్టరీస్థానమే శ్రేష్ఠమని తన అభిప్రాయాన్ని స్పష్టం జేసింది.

ఈ కర్మాగార ఉత్పాదన శక్తి ప్రారంభంలో 15 లక్షల టన్నులు ప్రమాణం గా ఈ శక్తి 40 లక్షల టన్నులను పెరుగుతుంది.

విశాఖపట్టణాన్ని ఎన్నుకున్నందువల్ల రవాణా గని. త్రవ్వకం, సామాగ్రి మొదలైన పెట్టుబడి ఖర్చులో 110.72 మిలియన్లు (11 కోట్ల 72 వేలు) కలిగి వస్తుందని కన్సార్టియం అభిప్రాయపడింది

హాస్పేటనుపెట్టుబడిఖర్చు రు.25,09,60,000 కాగా విశాఖపట్నంలో పెట్టుబడి ఖర్చు రు. 140,240 000 అని అంచనా వేయబడింది.

తర్వాత సముద్ర రేవు ప్రాంతంలో ఉక్కు-కర్మాగారాన్ని నెలకొల్పడంవల్ల కలిగే లాభాలను ఈ రిపోర్టు స్పష్టపరిచింది.

లోతట్టు ప్రాంతాని కన్న సముద్ర రేవు ప్రాంతానికి అనేక రెట్లు అవకాశాలున్నా యని రిపోర్టు తెలియ జేసింది.

బొగ్గుపొడిని ఎక్కువుండే బొగ్గుతో నాణ్యమైన లోహసంబంధమైన బొగ్గును ముందు ముందు కలపడానికై చాల అవకాశాలు ఇక్కడ వుంటాయి.

విశాఖపట్నంలో ఉక్కు కర్మాగారాన్ని నెలకొల్పడం కలిగే లాభాలను ప్రపంచంలో గత 15 ఏండ్లలో నముద్రతీరప్రాంతాల్లో నెలకొల్పబడ్డ ఉక్కు కర్మాగారాలతో పోల్చి ఈ రిపోర్టు తెలియజేసింది.

బెల్జియం, ఫ్రాన్సు, అమెరికా, ఇటలీ, జపాను, బ్రిటను తదితర దేశాల ఉదాహరణను రిపోర్టు పేర్కొంది.

సముద్రతీరప్రాంతాలలో ఉక్కు-కర్మాగారం వల్ల కలిగే ఇతరలాభాలను రిపోర్టు ఈ విధంగా తెలియజేసింది.

1. భారతదేశంలోని ఇతర ఉక్కు-కర్మాగారాలు అభివృద్ధి చెందిన కొంది. సముద్ర తీరంలోని ఉక్కు కర్మాగారం కోక్ బొగ్గును పూర్తిగానో పాక్షికంగానో దిగుమతి చేసుకొని ఉపయోగించుకో గలుగుతుంది. ఆ విధంగా గనులలోని బొగ్గుకు, బొగ్గుపొడి కర్మాగారాలకు రైల్వేలపై ఒత్తిడి తగ్గుతుంది.

2. అప్పుడప్పుడు అవసరమయ్యే వివిధ రకాలైన ఖనిజ వస్తువులను దిగుమతి చేసుకోవడానికి సముద్రతీర కర్మాగారానికి ఎక్కువ సౌకర్యాలు వుంటాయి.

3. ఉక్కు ఇనుము, కడ్డీలు, దిమ్మలు తయారైన వస్తువులను సులభంగా ఎగుమతి చేసుకోవచ్చు. దీనివల్ల విదేశహుండ్రవ్యం కూడా పెరిగే అవకాశం ఉంది.

4. ముమ్మంది తీర నౌకాయానం నెలకొల్పవచ్చు. ఉక్కు ఇనుము, ఉత్పత్తి అయిన వస్తువులు కర్మాగారంనుండి తీరంలోని మార్కెట్లుకు రవాణా చేయడానికి, ప్రత్యామ్నాయ రవాణా మార్గం ఏర్పడుతుంది.

5. కర్మాగారానికి కావలసిన చాలా పరికరాలను దిగుమతి చేసుకోవడం ద్వారా సకలంలో కర్మాగారాన్ని నిర్మించవచ్చు. బ్రిడ్జీలను కట్టుబడిని చేయడానికి, మార్చడానికి పెట్టే పెట్టుబడి తగ్గించవచ్చు, రవాణాఖర్చులు తగ్గడంవల్లకూడా మిగులుతుంది.

ఆన్నిటికన్నా సముద్రతీర ఉక్కు-కర్మాగారానికి ఆర్థికంగా మద్దతు లభిస్తుంది. అమెరికా యూరపులలో సబ్సిడీ, ప్రభుత్వ పరిశ్రమలపై తీవ్ర నిరాదరణ చేయడానికి సముద్రతీర ఉక్కు-కర్మాగారానికే ఎక్కువ ఇష్టపడుతున్నారు.

ఆర్థికాభివృద్ధికి జాతీయ ప్రాయోగిక పథకం

కేరళపై గోష్ఠిలో దేశముఖ్ తదితరులు

న్యూఢిల్లీ, అక్టోబరు 30

కేరళ ఆర్థికాభివృద్ధి సమస్యలపై జరుగుతున్న గోష్ఠిలో ఢిల్లీ యూనివర్సిటి వైస్-చాన్సలర్ శ్రీ సి. డి. దేశముఖ్ ఆర్థికాభివృద్ధికి కేరళను జాతీయ ప్రయోగిక పథకం క్రిందకు తీసుకోవాలని సలహా యిచ్చారు.

కేరళ ఆర్థికాభివృద్ధి పథకాలపై జరుగుతున్న గోష్ఠికి దేశముఖ్ అధ్యక్షతవహిస్తున్నారు. ఈ ప్రయోగాన్ని విజయపథం చేయుటకు సర్వ వర్యత్నం తీసుకోవాలని అయనవెప్పారు. ఇట్టిపథకాన్ని పలప్రదం చేసేందుకు ప్రపంచమొత్తం తన పూర్తి సహకారాన్ని అందచేస్తుందని చెప్పారు.

రాష్ట్రంలో రాజకీయస్థిరత్వాన్ని నిరాఘాటన్నుహాలను తొలగించేందుకు ఇదొక్కటే మార్గమని తెలియజేశారు. కేరళ ఇదివరకే విద్యారంగంలో మంచి స్థిరత్వాన్ని కలిగివున్నది. ఉజ్బెకిస్తాన్ వంటి పుష్ట ఆసియా రిపబ్లిక్‌ల పరె కేరళ 10 సంవత్సరాలకు లోపునానే మంచి ఆర్థిక వృద్ధిని సాధిస్తుందని కూడా ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

తిరువాన్కూడులోని ప్రభుత్వ ఎమువుల రసాయన పరిశ్రమజనరల్ శ్రీ మేనేజరు యం. కె. నాయర్ ప్రసంగిస్తూ జిల్లాలఁప్రాథమిక పై పెట్టుబడి కార్పొరేషన్‌ంది స్థాపించాలని అట్టి పెట్టుబడులమీద 8 శాతం తిరిగి వస్తుందని ఆయన సలహాయిచ్చారు.

తిరిగివచ్చే ధనానికి ప్రభుత్వం గ్యారంటి ఇచ్చినట్లయితే ఈ కార్పొరేషన్లు వ్యవసాయ రంగంలో అవసరమయిన పెట్టుబడిని పెంచవచ్చు. ఆ ధనాన్ని రాష్ట్రంలోని లాభదాయక పరిశ్రమలకు వినియోగించవచ్చునని ఈ కార్పొరేషన్లు ప్రభుత్వ జోక్యం లేకుండా వ్యాపార పద్ధతులలో నడపబడతాయని హామీ ఆయన చెప్పారు.

రాష్ట్రంలో లాభదాయక పరిశ్రమలను స్థాపించుటకు లాభదాయక పరిశ్రమల డిపాజిటులు ఎట్టి ఆటంకము లేకుండా అన్నులు ఇవ్వాలని చిన్నతరహా వ్యవసాయాభివృద్ధి ప్రాజెక్టుల ద్వారా ఆహారోత్పత్తిని పెంచుటకు అధిక ధనము లభిస్తుందని, కొచ్చిన్‌లో నిర్మాణం కానున్న నౌకా నిర్మాణ కేంద్ర పరిశ్రమాభివృద్ధికి ఒక ఆకర్షణ అని కూడా ఆయన తెలియజేశారు.

పంజాబ్ తెలు

పంజాబీ, హరియానా రాష్ట్రాల అవతరణ

పంజాబ్‌ను భాషా ప్రయుక్త ప్రాతిపదికపైన పంజాబీ భాషా రాష్ట్రంగాను, హిందీ భాషా ప్రాంతాలతో హరియానా రాష్ట్రంగాను విభజించడానికి ఎట్టకేలకు కేంద్రం సమ్మతించింది. నేడే ఉభయ రాష్ట్రాలకు ప్రారంభోత్సవం జరుగుతుంది.

భాషా ప్రయుక్త ప్రాతిపదికపై పంజాబు పంజాబీ భాషా రాష్ట్రంగాను, హిందీభాషా ప్రాంతాలతో హర్యానా రాష్ట్రం నేడేవిర్పడ తాయి. ఉభయ రాష్ట్రాలకు నేడే ప్రారంభోత్సవంజరుగుతుంది. ఈ పునర్వ్యవస్థనతో పండిపుర్ కేంద్ర పాలిత ప్రాంతంగా మారుతుంది. ఉభయ రాష్ట్రాలకు చండీపుర్ ముఖ్యపట్టణంగా వుండుంది. కొంగ్రా జిల్లా, మరికొన్ని కొంతప్రాంతాలు హిమాచల్ ప్రదేశ్‌లో కలపబడతాయి.

నూతన పంజాబు రాష్ట్రం 11 జిల్లాలతో 1,11,38 000 జనాభాతోను,నూతనహరియానా రాష్ట్రం 7 జిల్లాలతో, 75,90,000 జనాభాతో ఏర్పడతాయి. హిమాచల్ ప్రదేశ్‌లో కలిసిపోయేపబడిన కొంత ప్రాంతాల్లో 14,61,000 మంది. కేంద్ర పాలిత

శ్రీ అపరాక్‌సింగ్ మల్ హోత్రా

పంజాబ్ రాష్ట్ర కమ్యూనిస్టునమితి కార్యదర్శి.

ప్రాంతంగా మార్చబడిన చండీపుర్ చుట్టుప్రక్కల 30 గ్రామాలతో 1,20,000 మంది జనాభా వుంటారు. దానికి జిల్లా స్థాయి కల్పించబడింది. 1961 జనాభా లెక్కల ప్రకారం పై జనాభా సంఖ్యలు యిప్పబడ్డాయి.

పంజాబ్ పునర్నిర్మాణం ఉభయరాష్ట్రాల ప్రజలకు విజయం. భాషాప్రయుక్త పద్ధతిని పంజాబునువునర్నిర్మించవచని చాలాబలమైన శక్తులు కృషిచేశాయి. వారిలో కాంగ్రెసు జనసంఘ్, ఆర్యసమాజ్ నాయకులు కూడా వున్నారు. అనేక సంవత్సరాలు పంజాబు యాత్రతపట్టికి కాపాడ్డానికి వారు జరిపినకృషిలోవిజయం సాధించుకోగలిగారు, కాని ఆశక్తులకు రేపటి నుంచి ఓటమి సంభవిస్తుంది. ఉభయ రాష్ట్రాల ప్రజలకు విజయం నిర్దిష్టముంది.

ప్రాథమిక విజయం

అయినప్పటికీ యీ విజయం కూడా పాక్షికమైనదే. నూతన పంజాబులో కలవలసిన 22 లక్షలమంది ప్రజలు నివసించే ప్రాంతం చీల్చబడింది. పంజాబీ భాష మాట్లాడే (ప్రజలను సుమారు 30 గ్రామాలనుండి వెళ్ళగొట్టి నిర్మించిన పంజాబు ముఖ్యపట్టణం చండీపుర్ కూడా యిందులోనిదే,యథార్థానికి ఆ ప్రాంతం చుట్టూ పంజాబీ ప్రాంతాలే వున్నాయికూడా.

హరియానా ప్రజల చిరకాల వాంఛితమైన విశాల హర్యానాను యింకా చాలు సాధించవలసేవుంది. విశాల హరియానాలో ఉత్తర ప్రదేశ్‌లోని పశ్చిమప్రాంతాలు, రాజస్థాన్‌లోని ప్రాంతాలు, ఢిల్లీని కలిపివేయాలని వుంది. ఇంతవరకు పంజాబులోని 6½ జిల్లాలలో మాత్రమే హరియానాను ఏర్పరిచిందో కాని విశాల హరియానాను ఏర్పరచడానికి కేంద్రం నిరాకరించింది. అంతేకాకుండా పంజాబుకి చెందిన చండీపుర్, తదితర ప్రాంతాలతో హరియానాను ఏర్పరచడం వలితంగా, పంజాబులో హరియానా నిరంతర వివాదంలో చిక్కుకునేలా చేసింది. ఢిల్లీ, తదితరప్రాంతాలను హరియానాలో కలిపివేయడానికి ఎట్టకేలకు కేంద్రం అంగీకరించినా, ఆ ప్రాంతాలలో ఇంకా పూర్తిగా ఎన్నికలు జరుగవలసేవుంది. ఇంతవరకు పంజాబులోని 6½ జిల్లాలలో మాత్రమే హరియానాను ఏర్పర

ఉభయ కమ్యూనిస్టు పార్టీల ఐక్యతకున్న ప్రాధాన్యం

కాంగ్రెస్ ఓటమికి అదినమ్మకమైన హామీగా ప్రజలు గుర్తిస్తున్నారని శ్రీ భూపేష్ గుప్త

నెల్లూరు, అక్టోబరు 29

"రానున్న జనరలు ఎన్నికల్లో సాధ్యమైనన్ని యెక్కువ స్థానాల్లో కాంగ్రెసును ఓడించడం మా పార్టీ ధ్యేయం ఇందు నిమిత్తం వివిధ అతివాద పార్టీల మధ్య ఐకమత్యం యేర్పడాలని మేము వాంఛించుతున్నాం. ఆంధ్రదేశంలో అతివాదపార్టీల మధ్య ఐకమత్యం అంటే ప్రధానంగా రెండు కమ్యూనిస్టుపార్టీల మధ్య ఐక్యతగాప్రజలుగుర్తిస్తున్నారుకాంగ్రెసునుఓడించేందుకుముఖ్యంగా పుథయకమ్యూనిస్టుపార్టీలుయేకంకావాలనిప్రజలుకోరుకుంటున్నారు ఈప్రజా వాంఛను మనం పాటించాలి. అలా జరిగితే యెక్కువ స్థానాల్లో కాంగ్రెసును ఓడించగలం. ప్రజా పుద్యమాన్ని యింకెంతో ముందుకు తీసుకుపోగలం, ఇందులో మనం విఫలమైతే పుథ యులం బలహీనపడతాం. తత్కారణంగా ప్రజలు బాధపడతారు" అని భారత కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ భూపేష్‌గుప్త యిక్కడ జరిగిన గొప్ప బహిరంగసభలో పుద్ఘాటించారు.

దక్షిణ నెల్లూరుజిల్లా కమ్యూనిస్టు సమితి అధ్వర్యాన కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు ఆవరణలో మొన్న సాయంకాలం యీ బహిరంగ సభ జరిగింది. సభకు జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ ఏ. రామకోటయ్య అధ్యక్షత వహించారు. ఆపసేవంమంది ప్రజలు హాజరైన యీ సభలో శ్రీ భూపేష్‌గుప్త యింకా యిలా అన్నారు:

"ఏ పార్టీ కూడా ఒంటరిగా యీనాడు కాంగ్రెసును ఓడించగల స్థితిలో లేదు. అందుచే అతివాద పార్టీల, ఆమ్యుచయిక్తుల ఐకమత్యం ప్రధాన సమస్యగా ఏర్పడింది. ప్రతి పార్టీ కూడా ఎన్నికలలో తమబలాన్ని పెంచుకోవాలనే చూస్తుంది. అది సహజం. మా పార్టీకూడా అంతే. అప్పటి మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ కూడ. వివిధ పార్టీల మధ్య ఐకమత్యమే ఆ యా పార్టీల బలాన్ని కూడ పెంచుతుంది. ఆంధ్ర దేశంలో ఉభయ కమ్యూనిస్టు పార్టీల పుద్య ఐక మత్యం యేర్పడిన నాడు మా పార్టీ బలపడుతుంది. మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ కూడ బలపడుతుంది. అందుచే ఐకమత్యం కోసం కృషి చేయడం అందరి తక్షణ కర్తవ్యం.

"ఇటీవల జలంధర్‌లో మాట్లాడుతూ, మేము కాంగ్రెసుకు అనుకూలమని శ్రీ సుందరయ్య అన్నారు. అయినా మా పార్టీతో ఐకమత్యంకోసం కృషి చేస్తామని అన్నాడు. ఇది చాలా ఏద్దుంగా వుంది, కమ్యూనిస్టుపార్టీ రెండు విభాగాలుగా చీలిన పిమ్మట కూడ మేము దేశ వ్యాపితంగా యెన్నో ప్రతాపోరాటాలు నడిపాం. నేడూ నడుపుతున్నాం. శ్రీ సుందరయ్య కూడ, మార్క్సిస్టుపార్టీవారికి యీ విషయం తెలియకపోలేదు, అయినా యీ ఏధమైన ప్రచారం సాగించగుతూ వుంటారు, మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ కాంగ్రెసు అనుకూల పార్టీ అని మేం చెబడం లేదు. ఒకరిని ఒకరు నిందించుకోడం, ఇందువు సమాధానాలు చెప్పుకుంటూ పోవడంయినానుజరగవలసిన పని కానేకాదు.

"రెండు కమ్యూనిస్టుపార్టీలు ఒక ఒడంబడిక కుదురుకుండాపుండాలని కాంగ్రెసునాయకులు కొందరు దేవుళ్ళుకు మ్రొక్కుంటున్నారు. కార్మికులు, పేద ప్రజలు, పుద్యమరంగతి ప్రజలు నేడనుభవిస్తున్న బాధలు వారి మనోభావాలను దృష్టిలో పెట్టుకొని ఎన్నికల్లోనయినా మనం ఒకటి కావడా అని నేను ప్రశ్నించుతున్నాను.

"మనం సోషలిజాన్ని గూర్చి మాట్లాడుతుంటాం, విప్లవాన్నిగూర్చి మాట్లాడుతుంటాం ఇంకా పెద్ద పెద్ద ఏయాలను గురించి మాట్లాడుతుంటాం అయినప్పటికి జనరలు ఎన్ని కలు జరుగనున్న యీ తరుణంలో నైనా ఐక్యమత్యాన్ని గూర్చి మనం మాట్లాడకపోతే లేమా, తన పార్టీలోని వీరికను సమసిపోయి కాంగ్రెసు యీ ఎన్నికలో ఒకటిగా నిలబడాలని కాపరాచ్ కోరుతుంటున్నాడు, దక్షకర్తవ్యం అదే కోరుతున్నాడు, సంజీవరెడ్డి అదే కోరుకుంటున్నాడు, కమ్మపేరెడ్డి అదే కోరుకుంటున్నాడు, దక్షకర్తవ్యం అదే కోరుతున్నాడు, సంజీవరెడ్డి అదే కోరుకుంటున్నాడు, కమ్మపేరెడ్డి అదే కోరుకుంటున్నాడు.

కేడియో

బుధవారం నవంబరు 2
శక 1888 ★ కార్తీక 11

విజయవాడ

357.1 మీ. (840 కిలోసై.)

ఉదయం: 6-00 వందేమాతరం, సుప్రభాతం, ప్రసారవిశేషాలు; 6-10 భక్తిరంజని; 6-40 ఆం. వా: 6-45 సూక్తిముక్తావళి; 6-50 బజారుధరలు; 6-55 విరామసంగీతం; 7-00 తె. వా; 7-15 హైదరాబాదు రిలే; 7-45 హిందీ పాఠము; 8-00 ఆం. వా: 8-15 హిం. వా; 8-30 హైదరాబాదు రిలే; 9-00 సమాప్తి.

మధ్యాహ్నం: 11-45 ఉన్నత పాఠశాలకు; 12-05 లలిత సంగీతం; 12-20 స్వర చిత్రం; 12-30 కార్మికుల కార్యక్రమం; 1-00 హైదరాబాదు రిలే; 1-30 ఆం. వా: 1-40 హిం.వా: 1-50 తె. వా: 2-00 సమాప్తి.

సాయంత్రం: 5-30 సైనిక ప్రకటనలు; 5-35 లలితసంగీతం; 6-00 ఆం. వా; 6-05 వాద్య బృందం; 6-15 ప్రాం. వా: 6-25 ముఖ్య ప్రకటనలు; 6-30 పంటసీమలు; 7-00 తె. వా: 7-15 దీక్ష; 7-30 రేడియో సంగీత సమ్మేళనం; 8-55 ఈరోజు పార్లమెంటులో; 9-00 ఆం.వా; 9-15 వార్తలు; 9-20 విరామ సంగీతం; 9-30 రేడియో సంగీతసమ్మేళనం; 11-00 ఆం. వా; 11-05 జన గణ మన - ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - (ఎ)

405.4 మీ. (740కిలోసై.)

ఉదయం: 6-00 వందేమాతరం, కార్యక్రమ వివరణ; 6-10 భక్తిరంజని; 6-40 ఆం. వా: 6-45 సూక్తిముక్తావళి; 6-50 వాద్య గోష్ఠి; 7-00 తె. వా; 7-15 కాంతా చక్రవర్తి; 7-45 వయొలిన్; 8-00 ఆం. వా: 8-15 హిం. వా: 9-00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11-45 ఉన్నత పాఠశాలకు; 12-05 లలిత సంగీతం; 12-20 స్వర చిత్రం; 12-30 కార్మికుల కార్యక్రమం; 1-00 హైదరాబాదు రిలే; 1-30 ఆం. వా: 1-40 హిం.వా: 1-50 తె. వా: 2-00 సమాప్తి.

సాయంత్రం: 5-30 సైనిక ప్రకటనలు; 5-35 లలితసంగీతం; 6-00 ఆం. వా; 6-05 వాద్య బృందం; 6-15 ప్రాం. వా: 6-25 ముఖ్య ప్రకటనలు; 6-30 పంటసీమలు; 7-00 తె. వా: 7-15 దీక్ష; 7-30 రేడియో సంగీత సమ్మేళనం; 8-55 ఈరోజు పార్లమెంటులో; 9-00 ఆం.వా; 9-15 వార్తలు; 9-20 విరామ సంగీతం; 9-30 రేడియో సంగీతసమ్మేళనం; 11-00 ఆం. వా; 11-05 జన గణ మన - ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - (బి)

కడప

333.3 మీ. (900 కిలో 4సై)

సాయంత్రం 5-30 నుండి రాత్రి 11-10వరకు

శనివారములు మాత్రము

(సాయం 5-30 నుండి రాత్రి 11-10వరకు)

విశాఖపట్నం

322.6 మీ. (930 కిలో సై.)

సాయం 5-30 నుండి రాత్రి 11-10 వరకు

89.42 మీ. (3355 కిలో సై.)
[హైదరాబాద్ మాత్రమే]

ఉదయం: 6-00 హై. ఎ. వరకు; 7-45 ప్రసార సమాప్తి.

62.50 మీ (4800 కిలోసై)

8-00 హై. ఎ. వరకు: 9-00 ప్రసారసమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)
[హైదరాబాద్ మాత్రమే]

మధ్యాహ్నము: 11-45 గానుండి; 12-05 ప్రసార సమాప్తి.

12-30 హై. ఎ. వరకు. 2-10 వాద్య సంగీతము; 2-20 హై. ఎ. వరకు; 2-30 సమాప్తి

62.50 మీ. (4800 కిలో సై.)

సాయంత్రం: 5-30 హై. ఎ. వరకు; 7-00 తె. వా; 7-15 హై.ఎ.వరకు; 9-15 వార్తలు; 9-20 విరామ సంగీతం; 9-30 హై. ఎ. వరకు; 11-10 వాతావరణసూచన. జన గణ మన - ప్రసార సమాప్తి.

ఈ ప్రసంగాన్ని ఏజియంకర కళాసమితి వారు ఆగ్రోదము 25 న కళాసమితి కార్యాలయంలో ప్రేక్షకావధారణార్థం ఏర్పాటుచేసిన సన్మానసభలో ఇచ్చిన మానపత్రానికి జవాబుగా శ్రీ ఎన్. రామారావు గారు ఇచ్చిన ఉపన్యాసానికి సంక్షిప్త రూపం.

ఖమ్మం జిల్లా బంద్ సన్నాహాలకై అఖిల పక్ష కమిటీ ఎన్నిక

ఖమ్మం, అక్టోబరు 29

బంద్ సన్నాహాలకై ఖమ్మం జిల్లాలో వివిధ పక్షాలకు చెందిన 25 మంది సభ్యులుగల కార్యాచరణకమిటీ ఎన్నికయింది.

అఖిలపక్ష కార్యాచరణ సమితి యిచ్చిన పిలుపు ననుసరించి, ఈ నెల 21 వ తేదీన ఖమ్మం జిల్లా అఖిలపక్ష కార్యాచరణ సమితి ఆధ్వర్యాన ఖమ్మం ప్రభుత్ టాకీసులో ఖమ్మం జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గి శ్రీ సర్వదేవభట్ల రామనాథం అధ్యక్షతన అఖిలపక్ష ప్రజాసదస్సు జరిగినది. ఇందులో 100 మంది ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు.

సదస్సు చేపికపై ప్రదేశ్ మార్క్సిస్టు కమ్యూనిస్టు నాయకులు శ్రీ తరిమెల నాగిరెడ్డి, ప్రదేశ్ కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ నంబలగిరి ప్రసాదరావు, ఖమ్మంజిల్లా ప్రజా సోషలిస్టుపార్టీ నాయకులు డాక్టరు జీ ఉపేంద్రరావు, వరంగల్‌జిల్లా యస్. యస్. పి. నాయకులు ఆసీనులైనారు. తాత్కాలికంగా జరిగిన (బహిరంగసభ వార్తరను యివివరకు యిచ్చాం. -సం॥)

ఖమ్మంజిల్లాలో బంద్ ఉద్యమాన్ని నిర్వహించుటకు రాజకీయపార్టీల, ప్రజా సంఘాల ప్రతినిధులతో కూడిన 25 మంది సభ్యులుగల జిల్లా బంద్ సన్నాహక కమిటీ (సదస్సుచే ఏకగ్రీవముగా ఎన్నుకోబడినది. కన్వీనర్లు: శ్రీ చుండూరు నరసింహారావు (కమ్యూనిస్టు పార్టీ) శ్రీ మంచికంటి రామకిషన్ రావు (మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ) డాక్టరు జి. ఉపేంద్రరావు (ప్రజా సోషలిస్టుపార్టీ)

ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసన బంద్ రూపములో తెలియ చేయుటకు సదస్సు అన్ని తరగతుల ప్రజల సహకారాన్ని అర్థించుటకూ తీర్మానించింది.

దాదాపు రెండు దశాబ్దాల కాంగ్రెసు పరిపాలనలో భారతదేశం ఇంత వెనకబడివున్న దంపై యింటకు పూర్తి బాధ్యత కాంగ్రెసు ప్రభుత్వం వహించవలసి యుంటుందని, దేశంలో పారిశ్రామికాభివృద్ధి మాటటుంచి నూటికి 75 మంది వ్యవసాయంపై ఆధారపడిన మన దేశంలో నక్రమమైన భూసంస్కరణలైనా అమలుచేయలేని సదస్సు ఆమోదించిన తీర్మానములో విమర్శించ బడినది.

జిల్లాలో పత్తిపంట మేతకుకూడ కరువు ఏర్పడి, వేలాది పశువులు మరణించినవి. ఈ సంవత్సరం పునాసపెసర దెబ్బతిని రైతులు తీవ్ర వంటకూడ తేలలేదు. పరిస్థితుల జిల్లాలో ఖిపరిస్థితులు ఏర్పడి ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ పరిస్థితులలో ప్రజలను ఆదుకొనుటకుగాను దిగువ ప్రజాకోర్కెలను తక్షణం అంగీకరించి వెంటనే అమలు చేయాలని సదస్సు రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండుచేస్తూ తీర్మానించింది.

కిలో బియ్యం రు. 0-67 నయాపైసల చొప్పున, రూపాయకు రెండు శేర్ల చొప్పున తొన్నుల అమ్మించాలనీ, ఖమ్మం జిల్లాను కరువుప్రాంతమిగా వెంటనే ప్రకటించాలనీ పాలేరు, వేంసూరు, గిరిజన ప్రాంతములలో ప్రత్యేక సహాయం ప్రజలకు అందించాలనీ, జిల్లా అంతటా కరువు పనులను వెంటనే ప్రారంభించాలనీ కరువు పనులను కంట్రాక్టు కూలికి మారు రోజుకూలి యివ్వాలనీ వ్యక్తి హామీపై ఆప్పులు రైతులకు వ్యవసాయ్ కూలీల కుమంజూరుచేయాలనీఖమ్మంజిల్లాకు చెల్సు టాక్సును రద్దు చేసి ఏకముఖచెల్సు టాక్సును అమలు చేయాలనీ కూడా తీర్మానాల నామోదించారు. (వి. వి.)

సర్వరాయపేట లాలూకా బంద్ కార్యాచరణ కమిటీ

సర్వరాయపేట, అక్టోబరు 29

గుంటూరుజిల్లా సర్వరాయపేటలో అక్టోబరు 25 వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు పీంజుల్ల టాకీసులో తాలూకా కమ్యూనిస్టు పార్టీ, తాలూకా మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ, సంయుక్త సోషలిస్టుపార్టీ ఆధ్వర్యాన అఖిలపక్ష సదస్సు జరిగింది. సదస్సు, శ్రీ గొత్తం నాగయ్య, శ్రీ అంబటి ఆంజనేయులు, (కీకిలాయ తాహశీలుదారు అధ్యక్షతన జరిగినది. సభలో జిల్లా కార్యావరణ సమితి కన్వీనర్లు శ్రీ ఎం దశరథ నాగిరెడ్డి, శ్రీ కోలా సుబ్బారెడ్డి, శ్రీ వల్లభనేని సాంబయ్యలతో సహా 250 మంది ప్రతినిధులు పాల్గొన్నారు.

బంద్ ను జయప్రదం చేయాలనీ, విశాఖపట్నంలో ఉక్కుఫ్యాక్టరీని స్థాపించుటకు పని కేంద్రప్రభుత్వం తక్షణమే ప్రకటించాలనీ, సర్వరాయపేట హోటలు యజమానులు అక్రమంగా లాకౌట్ ప్రకటించి, మూసిన 125 మంది పర్మనెంటు నియోగస్థులుగా చేసి సంయుక్త సమితిని శ్రీ బాపూజీ ప్రభోత్సవం సభలో తీర్మానాలను ప్రతిపాదించారు.

తీర్మానాలను బలపరుస్తూ శ్రీ బత్తుల మునిలయ్య, శ్రీ బొప్పారి నరసింహారావు మొదలైన తదుపరి అని ఆమోదించ బడినవి.

తాలూకాకాంగ్రెసు పరిపాలనపట్ల శ్రీమాటూరి వెంకటేశ్వర్లు సభలో ప్రతిపాదించారు. శ్రీ బొప్పారి ప్రభోత్సవం, కొండ్రగుంట వెంకటేశ్వర్లు, మాటూరి వెంకటేశ్వర్లు కన్వీనర్లుగా సభ్యులు గాతాయ్య అంబటి ఆంజనేయులు, కరణం నరసింగరావు, షేషసైదా ముద్దు రాఘవయ్య, రెడ్డి, వీరాచారిలతో ఆ కమిటీని ఏకగ్రీవంగా ఆమోదించారు.

ఆధ్యక్షుని ఆదివంపులతో సభ ముగిసింది

ఆ సాయంత్రం శ్రీ మాటూరి వెంకటేశ్వర్లు అధ్యక్షతను బహిరంగ సభ జరిగింది. శ్రీ కోలా సుబ్బారెడ్డి, శ్రీ మంచికంటి రామకిషన్ రావు, శ్రీ వల్లభనేని సాంబయ్య తాలూకా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ బోపూరి బ్రహ్మానందం. తాలూకా మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ కొండ్రగుంట వెంకటేశ్వర్లు మాట్లాడారు.

సదస్సులో ఆమోదించిన తీర్మానాలను బహిరంగ సభలో కూడా ఆమోదించినారు.

జనగామ తాలూకా బంద్ నిర్వహణకై కమిటీ ఎన్నిక

జనగామ, అక్టోబరు 28

పందొయతీ సమితి అధ్యక్షుడు శ్రీ డి. నరహరిభద్రశతను "బంద్" నిర్వాహణకై అఖిలపక్ష సహకార సమితి పమన సమావేశం జరిగింది. తాలూకాలో బంద్ నిర్వాహణ కార్యక్రమాన్ని విజయపంతం చేయుటకై శ్రీ డి. నరహరి శ్రీ ఎ. నరసింహారెడ్డి, జి. మోహన్‌రెడ్డిగారలను కన్వీనర్స్‌గా ఎన్నుకోవడమైనది. ఆంధ్రబంద్ తేదీ (పకటన, వెంటనే బంద్ సన్నాహాలకై తీసుకోవాల్సిన చర్యలన్నింటిని తీసుకొనుటకై ఈ కమిటీకి అధికారం యివ్వడమైనది.

ఆంధ్ర బంద్‌పట్ల నెల్లూరు వ్యాపారుల సంఘం వైఖరి

ఎవరి అనుకూలంకొద్దివారు నడచుకోవచ్చునని తీర్మానం

నెల్లూరు, అక్టోబరు 26

(పతినిధులు, కార్మికులు, మధ్యతరగతి ఉద్యోగులు తలపెట్టిన 'బంద్' ఉద్యమ్యం సందర్భంలో తమ సంపంలో సభ్యులు, వ్యాపారులు ఎవరి అనుకూలాన్నిబట్టి వారు నడచుకోవచ్చునని నెల్లూరు ప్యాన్సీ గూడ్స్ వ్యాపారులసంపం తీర్మానించింది.

ఈ కార్యవరం ఈ నెల 26 న సమావేశమైపై తీర్మానం చేసింది

తరుణ వయస్కులను ఉసికొల్పడంలోని ఆంతర్యం

చైనా ఘటనలపై సోవియట్ పత్రిక విమర్శ

మాస్కో, అక్టోబరు 29

"ఉయిఇల్కు యాగెజిటా" అనే సోవియట్ వార్తా పత్రిక చైనాలోని "సాంస్కృతిక విప్లవం"గురించివ్రాస్తూ ఆది 'కమ్యూనిస్టు భావాలను అపభ్రంశీకరించు చున్నదని' తెలియజేసింది.

"విజ్ఞానంపై నిషేధం" అన్న శీర్షికతో నికోలాయ్ లూవియంకేవ్ యీ వ్యాసాన్ని వ్రాశాడు. పకల కాలాలకూ, సకల ప్రజలకు చెందిన సంస్కృతిపైన యీ దాడి, ఆ సంస్కృతికి చెందిన స్మృతి చిహ్నాలను ధ్వంసంచేసి, వాటి స్థానంలో మావోసటుంగ్ రచనలను, మావో సేటుంగ్‌చిత్రాలను పుంఖానుపంఖాలుగా ముద్రించడం - లెనినిజం భావాలకు భిన్నంగా వున్నాయి."

"సాంస్కృతిక విప్లవంలో తీవ్రమైన సోవియట్ వ్యతిరేక ప్రచారంప్రధానాంశంగా పొందున్నది. పైన కమ్యూనిస్టు నాయకులకు ప్రధమ శత్రువులు సామ్రాజ్యవాదులు గాక, సోవియట్ దేశమూ, దాని కమ్యూనిస్టు పార్టీ ఆయ్యాయని దీనివల్లస్పష్టమవుతున్నది.

చైనా నాయకులు దేశీయంగా, విదేశాంగం వ్యవహారాల్లో చేస్తున్న తప్పుల వల్లా, వాటి వల్ల కలిగిన పరిణామాలవల్లా, అంతర్జాతీయ కమ్యూనిస్టు, కార్మికవర్గ ఉద్యమంలో వారు కొనసాగిస్తున్న విచ్ఛిన్నకర కార్యకలాపాల కారణంగా కమ్యూనిస్టు, కార్మిక పార్టీల్లో అల్పసంఖ్యాక చైనా కమ్యూనిస్టు పార్టీకి మూరం కావడంవల్లా (శామికవర్గ సాంస్కృతిక విప్లవం అనేది బయలుదేరింది" అని వ్యాసకర్త వ్రాశాడు.

మార్క్సిజం - లెనినిజానికి మారు మావో యిజంలో నమ్మకం లేకపోవడంకొనసాగించాలని చెప్పిన (పస్తుత పరిస్థితిలోనిది బయటికి లాగడానికి మావో సేటుంగ్ రచనలు మాత్రం పనిచేసే సంపోషపడుతుందని ఒప్పించడం సాధ్యం కాలేకు. అలా ఒప్పించడం సాధ్యంఅయ్యేటి కాదు. మార్క్సిజం అంటే యేమిటో తెలియని యువకులను ఆలాటప్పించడంచటు. అటు వంటి యువకులను మావోసేటుంగ్ రచనల నిరితో అలంచినవారి మీదికి ఒక శక్తిగా తయారుచేయవచ్చును. అలా చేయడానికి స్వతంత్ర ఆలోచన అపసరమయిన క్షణం నుండి వారిని దూరంగా పుంచవలసి యుంటుంది, అంటే తైనాలో "సాంస్కృతిక విప్లవాలను" (పకా విప్లవానికి దాసి (పాం చించారు. (ఊని)

పోరాడుతున్న వియత్‌నామ్ ప్రజలకోసం చందాలు

మాస్కో, అక్టోబరు 29

గత ఆదివారంనాడు ఆనేక సోవియట్ నగరాలలోని లక్షలాది యువజన, కర్మాగార నిమ్నులేగ్ సభ్యులు ఎనిచేసి అందువల్లవన్ని అమెరికా సామ్రాజ్యవాదులకు వ్యతిరేక పోరాటంలో వియత్‌నామ్ సహాయనిధికి ఇవ్వ వేశారని"కామ్సామోల్స్కాయా (పవ్దా" తెలియజేస్తున్నది.

నినాదాలపై 'ప్రవా' వ్యాఖ్య

అక్టోబరు విప్లవ వార్షికోత్సవ సందర్భంగా పోలిట్‌బ్యూరో కమ్యూనిస్టుపార్టీ కేంద్రకమిటీ ఆరోచేసిన వినాదాల గురించి వ్యాఖ్యానిస్తూ "ప్రావ్దా" ఒక (పధాన వ్యాసంలో వియత్‌నామ్ దేశభక్తులను మద్దతునూ విస్తృతమైన పర్యటన తీసుకోవలసిన అవసరాన్నిగురించి నొక్కి తెలియజేసింది. ఆగ్నేయ - ఆసియాలో అమెరికా దురాక్రమణను తిప్పి కొట్టడానికి, మొత్తం మీద వివిధ (పజల సామ్రాజ్య వ్యతిరేక పోరాటాలను పదర్శనివ్వడానికి యిటువంటి పర్యటన యొంతయినా అపసరమని ఆభ్యాసం తెలియజేసింది.

ఈ సందర్భంలో యీ వ్యాసం చైనా కమ్యూనిస్టుపార్టీ వినాదాన్ని గురించి (పస్తావిస్తూ, చైనా నాయకులు సమిష్టి పర్యటన అంగీకరించడానికి బనుజుగా, వియత్‌నామ్ (పజలను వారి పోరాటంలో విస్తృతమూ సహకర్యవంతమూ అయిన సహాయం చేస్తున్న వారందరిమీద తీవ్రమైన దాడి ఆపడానికి పూనుకొంటున్నారు" అని (వ్రవ్దా వ్రాసింది, "అందువల్ల, నిజాయితీ ఎరుపైన(ప్రజలందరూ వియత్‌నామ్‌కు రక్షణగా సోషలిస్టు దేశాలతో సమిష్టి కర్యణ తీసుకోవాలని చైనా కమ్యూనిస్టుపార్టీ, నాయకులు నిరాకరించడాన్ని గురించి విసాదపడకూనదు."

ఈ నిరాదం (పాన్సు, గ్రేట్‌బ్రిటన్‌ల (పజలకూ, ఇతర యూరోపియన్ దేశాల (పజలకూ, జపాన్, ఆమెరికాల (పజలకూ స్నేహ శుభాకాంక్షలను తెలియజేశాయి.

"సోవియట్ దేశంయొక్క లెనిన్‌ను కాంతియుతసహజీవనసిద్ధాంతానికి వర్తిల్లుగాక!" అని నినాదాలు తెలియజేశాయి.

వియత్నామ్‌కు తోడ్పాటుగా సమైక్యంగా విస్తృత చర్యలు

నవంబరు విప్లవ దినోత్సవ సందర్భంలో

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ నినాదాలు

మాస్కో, అక్టోబరు 29

సోవియట్ దేశ కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ సోషలిస్టు దేశాలకూ, జాతీయవిముక్తి పోరాటాలు కొనసాగిస్తున్న (పజలకూ, (పపంచ (పజలకూ, "శాంతి, (పజాస్వామ్యం సోషలిజం, జాతీయ విముక్తుల కోసం సామ్రాజ్యవాదం, వలస పెత్తందారీ విధానాలకు వ్యతిరేకంగా జరిపే పోరాటంలో తమ కృషిని సమీకృతంచేయవలసినదిగా" పిలుపు నిచ్చింది

నవంబరు సోషలిస్టు విప్లవం 49 వ వార్షికోత్సవ సందర్భంగా సోవియట్ దేశ కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ అంతర్జాతీయ అంతరంగిక సమస్యలను గురించి సంప్రదాయకంగా ఆరోచేసే నినాదాలను (పకటించింది.

వియత్‌నామ్‌పై అమెరికా దురాక్రమణను అంతమొందించడానికి, దక్షిణ వియత్‌నామ్ నుండి ఆమెరికా సేనల ఉపసంహరణను డిమాండు చేయడానికి, యుద్ధోన్మాద సామ్రాజ్యవాదుల మంత్రాంగాలను బట్టబయలు చేయడానికి అంతకంటే పోరాటాన్ని ఉధృతం చేయడానికి పోరాడవలసినదిగా (పపంచ (పజలను సోవియట్ దేశ కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ పిలుపునిచ్చింది.

మహత్తర భారతీయ (పజలకూ, పాకిస్తాన్, ఐక్య, ఆఫ్రోనైన్, ఇరాన్, టర్కీ (పజలకూ సోవియట్ దేశ కమ్యూనిస్టుపార్టీ కేంద్రకమిటీ శుభాకాంక్షలు తెలియజేసింది. "సోవియట్ దేశం, ఇండోనీషియా (పజల మధ్య స్నేహ, సహకారాలు పెంపొందుగాక" అని తెలియజేసింది.

కంబోడియా, లావోస, నేపాల్, సిలోన్ (పజలకూ, దక్షిణ వియత్‌నామ్ దక్షిణ కొరియా వీరోచిత (పజలకూ ఐకాకాంక్షలు అందజేయబడ్డాయి,

"సోషలిజంను నిర్మించుకొంటూ, స్వేచ్ఛ స్వాతంత్ర్యం, తమ మాతృదేశ సార్వభౌకత్వం కోసం ఆమెరికా దురాక్రమణ దాయలను వ్యతిరేకంగా హోరాటం కొనసాగిస్తున్న వారందరిమీద తీవ్రమైన దాడి ఆపడానికి పూనుకొంటున్నారు" అని (వ్రవ్దా వ్రాసింది, "అందువల్ల, నిజాయితీ ఎరుపైన(ప్రజలందరూ వియత్‌నామ్‌కు రక్షణగా సోషలిస్టు దేశాలతో సమిష్టి కర్యణ తీసుకోవాలని చైనా కమ్యూనిస్టుపార్టీ, నాయకులు నిరాకరించడాన్ని గురించి విసాదపడకూనదు."

తదనంతరం వ్యవహరించవలసిన చైనా కమ్యూనిస్టుపార్టీ నాయకులు వాస్తవానికి ఆమెరికా సామ్రాజ్యవాదులకు సహాయ పడుతున్నారు: (పపంచంలో మిన్నవ సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమాల మంచు తీవ్రమైన బాధ్యతను వహిస్తున్నారు.

సామ్రాజ్యవాద యుద్ధోన్మాద తునంత్రాలను బట్టబయలుచేస్తూ, వాటిని తిప్పికొట్టడానికి సోవియట్ దేశం, ఆయుధోత్పత్తి బాటిని అంత మొందించడానికి, ఆర్థాయుధాల నిసేధానికి, సార్వత్రిక సంపూర్ణ నిరాయుధీకరణకూ, (పపంచ శాంతి కొరకూ కృషిచేస్తున్నది.

నాట్యసాహిత్యగోష్ఠి

(3 వ పేజీ తరువాయి)

ఆతిథిని సభికులకు పరిచయం చేశాడు.

శ్రీ రామకృష్ణ భరతనాట్యముగురించి చెప్తూ, భ-అంటే భావము, రా-అంటే రాగమని, త-అంటే తాళమని లాక్ష్యము. తాండవము, నాట్యము, నృత్యము. నృత్తియంలో కూడిన సమగ్ర నాట్యమే భరతమనీఅన్నారు కళాకౌతుకులకు సంబంధించిన ముద్రలను ఆభినయించి చూపారు. మన దేశములోని వివిధ (ప్రాంతాలలో వ్యాప్తిచెందిన భాగవతం, యక్షిగానం, కూచిపూడి, కృష్ణాటము, మోహినీ ఆటము, కథాకళి, కృష్ణనట్ట

గుంటూరు కాలేజి, హైస్కూల్ళు, పాలిటెక్నిక్, విజయా ఇంజనీరింగ్ కాలేజి విద్యార్థులు 29-10-66 న జరిపిన ప్రదర్శనం

రాష్ట్రంలో పెల్లుబికిన ప్రజా వెల్లువ

(1 వ పేజీ తరువాయి)

బృందాలు వీధివీధికి వెళ్ళి, హర్తాళ్ జరపాలని విజ్ఞప్తి చేయగానే, వ్యాపార సంస్థలను మూసివేశారు. దుకాణాలను మూసివేశారు. గత రాత్రి రాజధానిలో 11 సినిమా హాళ్ళను మూసివేశారు.

పూరి - హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్‌లైను నిన్న సాయంత్రం 7.30 గంటలసుండి గోదావరి స్టేషన్‌వద్ద ఛిద్రమవుంది, ప్రదర్శకులు దానిని ముందుకు కదలనివ్వకుండా చేశారు.

ఆర్. టి. సి. బస్సులు హఠాత్తుగా అదృశ్యమైపోయాయి, రోడ్లపై అనేకచోట్ల కాల్చగడలు నిర్మించబడి వున్నాయి.

కార్మికవర్గం సన్నద్ధత

దీర్ఘకాల సమ్మె పోరాటానికి ఆంధ్ర పేపర్ మిల్స్ కార్మికులు సన్నద్ధమవుతున్నారు. ఖుదవారం నాడు రాజమండ్రిలో హర్తాళ్ జరపడానికి అఖిల పక్ష కార్యాచరణ సంఘం పిలుపు నిచ్చింది.

విద్యార్థులు నిరవధికంగా సమ్మె సాగించాలని నిర్ణయించుకొన్నారు.

అనంతపురంలో 144 సెక్షన్ జారీచేసి, ఖంతరకు పోలీసులు 10 మందిని అరెస్టు చేశారు.

భీమవరంబంద్

18 మంది విద్యార్థుల నిరాహారదీక్ష

భీమవరం, అక్టోబరు 31

ఉక్కు ఫ్యాక్టరీ స్థాపనకై ఆందోళన సందర్భంలో ఫుట్పు గోదావరిజిల్లా భీమవరంలో నేడు జనవ్యవహారం బంద్ జరిగింది. పట్టణంలో ప్రజా జీవితం యావత్తూ స్తంభించింది.

పట్టణంలోని, కళాశాలలు, హైస్కూళ్ళు, దుకాణాలు, తదితర ఎండ్లన్నీ మూసివేయబడినాయి. కార్లు, బైకు, రిక్షాలు సీ. ఎక్కడివక్కడ నిలిచిపోయాయి.

విద్యార్థుల నిరశనం

ఆదుకూరు పాలికలోనూ 18 మంది విద్యార్థుల దీక్ష నేడు నిరాహారదీక్ష ప్రారంభించింది

శ్రీయుతులు శ్రీహర్‌రాజు, ఎల్లహ్మన్యం, భాస్కరరావు, రామారావు, నాగేశ్వరరావు, వెంకట్రాయుడు, కాయిదాలు, త్రినాథ్ బంగారుదారాజు, నర్సెట్టి, వెంకట్రామరాజు సూర్యనారాయణరాజు, మురారి గాగ్గేయ, పరమేశ్వరి, పైడియ్య, అనంతయ్యగార్ల విజయలక్ష్మి నేడు దీక్ష ప్రారంభించినవారిలో వున్నారు.

ప్రదర్శన

ఈ సందర్భంగా విద్యార్థులు పట్టణంలో ప్రదర్శన జరుపుతూ కేంద్రప్రభుత్వ ప్రతిని నిరసిస్తూ నినాదాలు చేశారు. అనంతరం సభ జరిపి, ఉక్కు ఫ్యాక్టరీ స్థాపనకై ఆందోళన చేస్తున్న విద్యార్థులకు సంఘీభావం ప్రకటించారు.

తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి విజ్ఞప్తి

ఉక్కు ఫ్యాక్టరీ సాధనకై కొనసాగుతున్న ఈ మహోద్యమానికి తమ పూర్తి అండదండలు అందజేస్తూ గుడివాడ పట్టణ కమ్యూనిస్టు పార్టీ, తాలూకా కమ్యూనిస్టుపార్టీ తరపున తాలూకా సమితి కార్యదర్శి శ్రీ అట్లూరి సీతారామయ్య ప్రకటించారు. ఈ పోరాటంలో అగ్రగామిగానూ పాల్గొంటున్న విద్యార్థిలోకాన్ని అభినందించారు. ఈ పోరాటానికి అన్నివిధాలైన సహకారాన్ని అందించవలసిందిగా ప్రజానీకానికి విజ్ఞప్తిచేశారు.

పాయంత్రం గొప్ప ఊరేగింపు జరపడానికి విద్యార్థులు నన్నాహాలు చేస్తున్నారు

మంగళగిరిలో విద్యార్థి సమ్మె

మంగళగిరి, అక్టోబరు 31

గుంటూరుజిల్లా మంగళగిరి హైస్కూలు విద్యార్థులందరూ నేడు సమ్మె చేశారు. పట్టణంలో బస్సులు, రైళ్ళు రాకపోకలన్నీ పూర్తిగా నిలిపివేయబడ్డాయి. నిటీ బస్సులు సైతం ఆగిపోయాయి.

విద్యార్థులు రైల్వేస్టేషన్‌కువెళ్ళి పెయింట్ గేటుపు తాళంవేశారు.

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీనిపుంజాపుచేయక ఆలస్యంచేసేకేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరిని నిరసిస్తూ రాదాపు 8 వందల మంది విద్యార్థులు రోడ్లపై ప్రదర్శనలు చేస్తున్నారు.

మంగళగిరి హర్తాళ్

మంగళగిరిలో నేడు దుకాణాలు, షాపులు సినిమాహాళ్ళు అన్నీ మూసివేసి హర్తాళ్ జరిపారు.

వరంగల్ విద్యార్థుల నిరవధిక నిరాహారదీక్ష

వరంగల్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులిద్దరు నిరవధిక నిరాహారదీక్ష ప్రారంభించారు. మెడికల్ కళాశాల విద్యార్థులు 48 గంటల నిరాహార దీక్షలకు దిగారు. మొదటి దినం విద్యార్థులు నేటి నాయంత్రం దీక్షను విరమించారు. ఎనిమిదిమంది విద్యార్థులు గత మరో దినం దీక్ష ఉపయం నిరాహారదీక్ష ప్రారంభించవున్నారు.

గూడూరులో హర్తాళ్‌కు సన్నాహాలు

నిన్న ఉదయం ఇక్కడ సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట నామూహిక నిరాహార దీక్ష ప్రారంభమైంది.

నేటిఉదయంలోపల ఫీదాంతంసుండిక్కు బస్సులూ రాలేదు అలాగే తిరిగి సుండి వచ్చిన బస్సులూ బయలుదేరి వెళ్ళలేదు.

బస్సులన్నీయునీ డిపో లో పెట్టుకొనివున్నాయి నేడు బస్సు రాకపోకలన్నీ రద్దు చేసినట్లు డిపో అధికారులు ప్రకటించారు.

విజయవాడలో 20వేలమంది విద్యార్థుల ప్రదర్శన

విజయవాడ, అక్టోబరు 31

విశాఖలో ఉక్కు ఫ్యాక్టరీని నిర్మించాలని నేటి మధ్యాహ్నం ఉక్కుపై నగరంలో 20 వేలమంది విద్యార్థులు ప్రదర్శన జరిపారు.

వేలాది విద్యార్థులు 20 లారీలపై ప్రదర్శనలు జరిపారు.

విజయవాడ రాష్ట్ర కళాశాల, హైస్కూళ్లు, తదితర విద్యాలయాలన్నీమూత

ధరల పెరుగుదలపై శ్రీ మక్తుం వివరణ

హైదరాబాద్, అక్టోబరు 31

హైదరాబాదులో ఆహారధాన్యాల ధరలు 1964 నుండి ఇప్పటివరకు ఏవిధంగా పెరుగుతూ వచ్చిందీ శ్రీ మక్తుం మొహయుద్దీన్ నేడు వివరించారు. (శ్రీ మక్తుం చేసిన ఈ వివరణను శ్రీ నటాక్షర్ ఒకపై ప్రకటనగా నిన్నటి సంచికలో పొరపాటున ప్రచురించబడింది.)

శ్రీ మక్తుం తన ప్రకటనలో ఇంకా ఇలా తెలియజేశారు :

అంతకంటే మౌలికమైనవిషయం ప్రభుత్వ ధాన్యసేకరణవిధానం. ప్రభుత్వం రైతాంగం నుండి సరాసరి ధాన్యం కొనకుండా దళారీలు ఆక్రమించుకొన్నారు. రైతాంగం నుండి సరాసరి ధాన్యం ఖరీదు చేసేటంతకు ప్రభుత్వానికి స్వంత యంత్రాంగంలేదు. దళారీలు, ధాన్యం వర్తకులు ముప్పు టికి రైతుల నుంచి కిలో ధాన్యం 30 - 32 పైసలకే కొంటున్నారు. ప్రభుత్వం ప్రకటించిన 38 పైసల రేటు కాగితంమీదనే మిగిలిపోయింది.

మిల్లర్లు 63 పైసల చొప్పున నియ్యాల కార్పొరేషన్‌కు అమ్ముతున్నారు. కిలోకు 6, 7 పైసల చొప్పున లాభం పుచ్చుకుంటున్నారు.

కార్పొరేషన్ రైతులవద్ద నియ్యం ఖరీదు చేసే రేటు కిలో 62 పైసలు, అదే మిల్లర్లకు 63 పైసల చొప్పున చెల్లిస్తుంది.

గోదావరి అర్బెలు, కరవాక వార్షిలు, ఇురర వంకగమారి ఖుబ్బులు చేర్చి ఆ ధాన్యాన్ని మొత్తంగా వినియోగదారులమీద పడవేస్తుంది, స్వాతంత్ర వర్గాల ప్రజాజీవనంలోకి లాంగి ప్రభుత్వం ఇలాంటి అక్రమాల్ని అనుమతిస్తున్నది.

హైదరాబాద్, సికింద్రాబాద్‌లలో 1964 నుండి ధరలు ఏవిధంగా పెరిగిపోతూ వచ్చాయో దీనినిబట్టి బోధపడుతుంది.

1964 అక్టోబరు		
సన్నబియ్యం	కిలో	0.72
మొతక		0.60
సంవత్సర		1.26
1964 నవంబరు		
సన్నబియ్యం		
మొతక బియ్యం		0 62
సంవత్సర		1.27
1964 డిసెంబరు		
సన్నబియ్యం		0.76
మొతక బియ్యం		0.65 0.69
గోధుమలు		
1966 ఫిబ్రవరి		
మొతక బియ్యం		0.79
గోధుమలు		0.54
1966 మే		
సన్న బియ్యం		0.92
మొతక బియ్యం		0.79
1966 అక్టోబరు		
సంవత్సర		1.39

శ్రీ లక్ష్మీనరసింహారెడ్డి పరామర్శ

నల్గొండ జిల్లా పరిషత్, ఛైర్మన్ శ్రీ లక్ష్మీ నరసింహారెడ్డి కాసేన సమ్మెలు, శ్రీ రామచంద్రారెడ్డి శ్రీ మక్తుంను నేడు పరామర్శించి వచ్చారు.

ఖనిజనగరాలలో రేషనింగ్ ప్రవేశపెట్టిన నాటినుండి నియ్యంధర ఒకే విధంగా పునరుద్ఘాటిస్తూ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడొక ప్రకటన ఇచ్చారు.

రాష్ట్రంలో అనేకప్రాంతాలలో ఆహార్యాల ధర 66 పైసలనుండి 88 వరకు, వున్న దంటూ ఆయన తన ప్రకటనలో తెలిపారు.

1965 నుండి అటిల బస్సుల నియ్యం కొని నిలుపచేయాలని పరిషత్ నేని కోట్ల రూపాయల ధాన్యం నిల్వ చేశానని, రవాణా చార్జీలు గూనా అధికం అయ్యాయని అన్నారు.

విజయవాడలో కాల్పులు

(1 వ పేజీ తరువాయి)

జన సమూహాలను చెదరగొట్టడానికి పోలీసులు కాల్పులు జరిపారు, ఆ కాల్పులలో కనీసం నలుగురైనా రక్తపు ధారలతో నేలపై కూలిపోయారు.

ప్రజలను చెదరగొట్టడానికి విజయవాడలో పెక్కుచోట్ల పెక్కుసార్లు పోలీసులు లాఠీచార్జి జరిపారు, బాష్పవాయువు ప్రయోగించారు.

నేటి మధ్యాహ్నం విజయవాడలో హర్తాళ్ జరిగింది. షాపులు, హోటళ్ళు, దుకాణాలు, సినిమాహాళ్లు మూసివేశారు.

పెలిఫోన్ ఎక్స్‌ఛేంజి పని చేయడం లేదు. విజయవాడకు బయటి ప్రపంచంతో తంతిసంబంధాలు తెగిపోయాయి. ఆ సంబంధాలు నేటి సాయంత్రం వరకు పునరుద్ధరించబడలేదు.

సాయంత్రం ఆరుగంటలవేళ గాంధీ నగరంలో ప్రజలను చెదరగొట్టడానికి పోలీసులు రెండు రౌండ్లు ట్రేల్చారు.

ప్రదర్శకులు రైల్వే స్టేషన్‌లోను, హోటళ్ళపైలోను దాడులు జరిపి ధ్వంసం చేశారని పోలీసులు ఆరోపిస్తున్నారు.

పోరండమ్మతరావునకై

జాగదేలరా శేలా ముంచుకు
సాగిరావదేర
పింపా లివ్వుడు జాతి పౌరుషం
పిపే రణధీర॥

ఏ వ్యర్థులు ఏ కార్యకర్తలు
ఎరుగరురా విస్వార్థులు
విద్యార్థుల పోరాట ధ్వనులు
వినబడలేదా మేణకాలుపులు॥జా॥

రణ రంగంలో దూకిన విద్దలు
మన కుప్పందిస్తున్నారు
పద్మ గ్రహం చీల్చి పెద్దలకు
బాట సూచిస్తున్నారు ॥జాగ॥

తరచర పయోధి నమృతకలశం
దొరకుట దుర్లభమవుతుంది
చరువు ప్రభిష్టలు గంగ గలువగా
ప్రభకే ఐక్యమై పోతుంది ॥జాగ॥

కార్చిన కన్నీరింక లేదుకద
మనుధు పొట్టి శ్రీరాములుకై
పునరావృతమా కథకారాదిక
పోరండమ్మతరావునకై ॥జాగ॥

ఆపహసించినాడాంధ్రుని దీక్షను
బొరా : మెహతా దగారీ
వీతులు పలికే నేతల నమ్మకు
పోకే రాదిక ఉక్కు ఫ్యాక్టరీ ॥జాగ॥

దొంగలు దొంగలు ఊళ్ళు పంచుకొని
ద్రోహ మాంధ్రులకు చేస్తార
సర్వశ క్తులను కూడదీసుకొని
సంగర భూమికి పోపోర ॥జాగ॥

హారోంహరాయని శ్రీ బూపురుషులు
అందరు ముందుకు రూకండి
కోరినకోరిక తీరేవరకూ
హోరా హోరిగా పోరండి ॥జాగ॥

—సుంకర సత్యనారాయణ

ఏలూరులో రైళ్ళను ఆపివేసి వాగన్లకు విద్యార్థుల కాపలా

పట్టణానికి అదనంగా మూడు డివిజన్ల సాయుధ పోలీసులు దిగుమతి

(విశాలాంధ్ర విలేకరి)

ఏలూరు, అక్టోబరు 30

ఉక్కు-ఫ్యాక్టరీ సాధనకై ఆందోళన చేస్తున్న విద్యార్థులు శనివారం ఏలూరు సమీపంలో, సత్రంపాడువద్ద ఒక గూడ్సుబండిని నిలిపివేశారు. వాగన్లమధ్య ఖాయింట్లను ఊడదీసివేశారు. వాగన్లలో సామాన్లకు ఎవరూ నష్టంకల్గించకుండా విద్యార్థులే వాగన్లకు కాపలా కాస్తున్నారు

పట్టణంలో ఉత్కిక్తత బాగా పెరిగింది. విద్యాలయాలు లేవీ పని చేయటంలేదు. పుర ప్రముఖులతో పౌర కమిటీని ఏర్పాటు చేశారు.

కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా వారిగా విద్యార్థుల నిరాహారదీక్ష కొనసాగుతున్నది.

రేపు పట్టణంలో హర్తాళ్ జరపటానికి విద్యార్థులు నిర్ణయించారు. పట్టణంలో కాంతిభద్రతలు రక్షించని, మూడు డివిజన్ల సాయుధ పోలీసుల్ని ప్రభుత్వం ఈ రోజు సాయంత్రం దింపింది.

కాంతి భద్రతలను కాపాడటం కోసమని జిల్లా కలెక్టరు శ్రీ ఎల్లహ్మన్యం - వివిధ స్కూళ్ళ హెడ్ మాష్టర్లు, విద్యాలయాల అధినేతలు, నన్నాహాలు చేస్తున్నారు.

నవంబరు 1వ, ఏలూరు మ్యూజియంలో కళాకృతులు పోవటం వల్ల, ఒకవేళ సైనికుల వీక్షణాన్ని బండివన్నిటినీ ముందుకు పోగటానికి వీలులేని ఎరిస్థితి ఏర్పడింది,

ఏలూరు నుండిపంలోని పూర్ణ, కైకరం, గ్రామాలవద్ద పానిఇర్ బండ్లను స్థానిక విద్యార్థులు విధినిరోధిస్తారని ఏలూరు తండిన వార్తలు తెలుపుతున్నాయి.

పూర్ణ - ఏలూరుల మధ్య బస్సులుకూడా ఆగిపోయాయి.

గుంతకల్ నుండి బెంగుళూరుకు బయలు దేరిన బండిని విద్యార్థులు అనంతపురంవద్ద నిలిపి వేశారని పరోవార్త. ఆ బండిని విద్యార్థులు వెనక్కు పంపించారు.

నిన్న అనంతపురంలో హర్తాళ్ జరిగింది. షాపులు, సినిమాహాళ్లు, విద్యాలయాలు, హోటళ్ళు అన్నీ మూతబడ్డాయి.

అమ్యుతరావుకోసం బలవంతంగా విద్యార్థుల బృందం సమ్మె ప్రారంభించింది

విద్యార్థులు ఎ. వి. గోపాలస్వామి, సి. హెచ్. వి. ఎస్. వి ప్రసాదరావు, వి. రామిరెడ్డి 31 మంది 24 గంటలు నిరాహార దీక్ష చేయుచున్నారు.

కలకత్తాలో చేపలు దొరకని స్థితి

వాల్తేర్ ప్రాంతంలోని గూడ్సు బండ్లను ఎక్కడి కక్కడే నిలిపివేస్తున్నకారణంగా దక్షిణ, తూర్పు తీర ప్రాంతాల నుండి కలకత్తాకు ఖరగవలసిన చేపలు, ఇతర తిను బండారాలు సరిపడా నిలిచిపోయింది, తత్ఫలితంగా కలకత్తాలో చేపల కరువు ఏర్పడింది అని ఒక వార్త వచ్చింది.

కృష్ణాజిల్లా కలెక్టరు అనుచిత చర్య

విజయవాడ, అక్టోబరు 30

కృష్ణాజిల్లా కలెక్టరు నేటి సాయంత్రం 6 గంటలకు వివిధ విద్యార్థిసంఘాల, శాఖల యూనియన్ల నాయకులతో విశాఖ ఉక్కు-ఫ్యాక్టరీ సాధనకు ఉద్యమిస్తున్న ఆందోళనను గురించి చర్చించడానికి వారిని పిలిపించి, విద్యార్థి నాయకులను విశ్వసించి మాట్లాడిన సైతిని తీవ్రంగా నిరసిస్తూ బక్క విద్యార్థి కార్యాచరణ కమిటీ కన్వీనరు శ్రీయుతులు కొల్లి నాగేశ్వరరావు, ఎ. తాయయ్య, కె. వెంకటాచలం ఒక ప్రకటన చేశారు.

జిల్లా పరిషత్ గెస్ట్‌హౌస్‌లో సమావేశం ప్రారంభమైన పదయారో జిల్లా కలెక్టరు ఆహ్వానితులలో ఆక్కడికివెళ్లి కొంతమంది విద్యార్థి నాయకులను మాత్రమే పిలిచి, కొంతమంది విద్యార్థి నాయకులను పిలవకుండా జిల్లా కలెక్టరు సమావేశం ఆరంభించడాన్ని ఒకే ఉక్కు ఫ్యాక్టరీ సాధనకు ఐక్య విద్యార్థి ఉద్యమాన్ని విఘ్నం చేయడానికి చేసిన ప్రయత్నంగా అక్కడ విద్యార్థి కార్యాచరణ కమిటీ కన్వీనరు శ్రీయుతులు కొల్లి నాగేశ్వరరావు, ఎ. తాయయ్య, కె. వెంకటాచలం ఒక ప్రకటన చేశారు.

జిల్లా పరిషత్ గెస్ట్‌హౌస్‌లో సమావేశం ప్రారంభమైన పదయారో జిల్లా కలెక్టరు ఆహ్వానితులలో ఆక్కడికివెళ్లి కొంతమంది విద్యార్థి నాయకులను మాత్రమే పిలిచి, కొంతమంది విద్యార్థి నాయకులను పిలవకుండా జిల్లా కలెక్టరు సమావేశం ఆరంభించడాన్ని ఒకే ఉక్కు ఫ్యాక్టరీ సాధనకు జరిగే ఐక్య విద్యార్థి ఉద్యమాన్ని విఘ్నం చేయడానికి చేసిన ప్రయత్నంగా బక్క విద్యార్థి కార్యాచరణ కమిటీ కన్వీనరు శ్రీయుతులు కొల్లి నాగేశ్వరరావు, ఎ. తాయయ్య, కె. వెంకటాచలం ఒక ప్రకటన చేశారు.

అమ్యుతరావు నిరాహారదీక్షకు కృష్ణాజిల్లా లారీ ఓనర్స్ సంఘం తోడ్పాటు

విజయవాడ, ఆక్టోబరు 31

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ సాధనకై శ్రీ శ్రీ అమ్యుతరావు కొనసాగిస్తున్న నిరాహార దీక్షను అలంబిస్తూ కృష్ణాజిల్లా లారీ యజమానుల సంఘం తరపున కార్యవర్గ్ శ్రీ ఎ. శేషవరావు నేడొక ప్రకటన చేశారు.

హైదరాబాద్‌లో బాష్పవాయువు

(1 వ పేజీ తరువాయి)

రంలో తీవ్రఉద్రిక్త పరిస్థితి ఏర్పడటంతో, సాతళాలన్నింటిని మూసివేశారు.

పుల్కాపేట రైల్వేస్టేషన్ ఆక్రమిస్తూ కూడా ధ్వంసమైనట్లుగా వార్తలుతెల్సుకున్నాయి.

పీకంద్రాబాద్‌లోని మహోహర్ టాకీస్ సమీపంలోనూ గ్రుంపుపై పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు.

పీథులలో ప్రదర్శనలు చేస్తున్న విద్యార్థులైనా, ఇతరులపైనా పెక్కుచోట్ల పోలీసులు లాఠీచార్జిజరిపినట్లు వార్తలు తెల్సుకున్నాయి.

రోగులను తీసికొని వెళ్తున్న ఆంబ్యులెన్సులవాళ్ళు సైతం విద్యార్థుల ఆగ్రహానికి గురిఅయినట్లు పోలీసు అధికారులు చెప్పుచున్నారు.

నేటి ఉదయం ఉస్మానియా విశ్వ విద్యాలయ ఆవరణలో 3 వేల మందికి పైగా విద్యార్థులు సభజరిపి దాదాపు 3 గంటల పాటు ప్రదర్శన చేశారు.

తమ కోర్కెలు సాధించడానికి ఐదోతపరకూ జంటనగరాలలోని విద్యాసంస్థ లన్నింటా నిరవధిక సమ్మె కొనసాగించటానికి విద్యార్థులు నిర్ణయించుకున్నారు.

ఆర్ట్సుకళాశాల సమీపంలో కారు గూడ్సులో ఎక్స్‌ప్లోసివ్‌ను విద్యార్థులు ఆరేసినట్లు వార్త తెలుపుతున్నది.

పీథులలో ప్రదర్శనలు చేస్తున్న విద్యార్థి సమూహాలను పోలీసులు లాఠీచార్జిచేసి చెదరగొట్టారు.

ఉస్మానియా విద్యార్థులు తమ కోర్కెల సత్రంలో విశాఖ పట్టణంలో ఉక్కు ఫ్యాక్టరీని నెలకొల్పాలనీ ఆంధ్రప్రదేశ్ ప్రజాభిలాషను కూడా ప్రముఖంగా పేర్కొన్నారు. ఈ కోర్కెలపత్రాన్ని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డికి సమర్పిస్తామని విద్యార్థి నాయకులు ప్రకటించారు విద్యార్థి కోర్కెలను అంగీకరించే విషయమై విశ్వవిద్యాలయ ఆధికార్వతినిధులు, ప్రభుత్వ ప్రతినిధులతో త్వరితగతిన ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయవలసిందిగా విద్యార్థి నాయకులు డిమాండ్ చేస్తున్నారు, ఆ విద్యార్థులకు బార్‌కౌన్సిల్ ఎన్నికలను రద్దు చేయాలని సెనెట్ విద్యార్థులకు ప్రాతినిధ్యం కల్పించాలనే కోర్కెలనుకూడా ఈ పత్రంలో పొందుపరచారు.

కళాశాల విద్యార్థుల సమ్మె విజయవంతం కొని, ఇంటరగరాల్లోని పెకండరీ పాఠశాలలు ప్రాథమిక పాఠశాలలు, ఇతర విద్యాసంస్థలలోని విద్యార్థులంతా సమ్మెలో పాల్గొన్నారు.

విద్యార్థి ఆందోళన సందర్భంగా ఇంటనగరాలలో హర్తాళ్ పాటించవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ విద్యార్థులు గుంపులు గుంపులుగా వీథులలో ప్రదర్శనలు జరిపారు. విద్యార్థుల విజ్ఞప్తిని పాటించి ఇంటనగరాలలోని అధిక సంఖ్యాక షాపులు దుకాణాలు మూసివేయబడినాయి.

బ్యాంకులు, కూరగాయల మార్కెట్, ఇతర వాణిజ్య సంస్థలు ఆస్సీ మూసివేయబడినాయి.

ఆర్. టీ. సీ బస్సుల రాకపోకలు నిలిచిపోయినట్లే, నగరంలో ట్యాక్సీలుకూడా తిరగటంలేదు. రిక్షాల మాత్రం చెదురు మదురుగా కన్పడుతున్నాయి.

ప్రదర్శనలు చేస్తూ విద్యార్థులు గుంపులు గుంపులుగా వీథులలో తిరగడం తప్పితే, ఇతరత్రా పౌర జీవితమంతా పూర్తిగా స్తంభించిపోయినట్లు కన్పిస్తున్నది. వీథులన్నీ దాదాపు నిర్మానుష్యంగా వున్నాయి.

ఉస్మానియా విశ్వవిద్యాలయ ఆవరణలో లన్నింటిలోనూ నేడు సమ్మె కొనసాగుతున్నది.

చీరాల గ్లాస్ ఫ్యాక్టరీ లాకౌట్ కొనసాగింపుకు మేనేజిమెంటు నిర్ణయం

సామూహిక సత్యాగ్రహానికి కార్మికుల సంసిద్ధత

చీరాల, అక్టోబరు 30

అక్రమ లాకౌట్‌ను కొనసాగించడానికే చీరాల గ్లాస్ ఫ్యాక్టరీ మేనేజిమెంటు నిర్ణయించు చున్న దృష్ట్యా, మేనేజిమెంటు కార్యాలయం ముందు సామూహిక సత్యాగ్రహం ప్రారంభించాలని ఫ్యాక్టరీ కార్మికులు నిర్ణయించు కున్నారు

లాకౌట్ విరమణ గురించి చిన్న, ఎరోజు లేబర్ ఆఫీసర్ సమక్షంలో మేనేజిమెంటుకు, యూనియన్‌కు మధ్య జరిగిన సంప్రదింపులు ఫలించలేదు.

యూనియన్‌ను విచ్ఛిన్నం చేయటానికి, ప్రభుత్వం దగ్గర తీసుకున్న రుణాన్ని చెల్లించకుండా ఎగవేయటానికి ఒక ప్లాను ప్రకారమే యీ లాకౌట్ను మేనేజిమెంటు ఒకిగిస్తుందని యూయెస్ ప్రతినిధి అన్నారు.

గౌరీశంకర్ సిండికేట్ పేరిట గ్లాస్ ఫ్యాక్టరీ యజమానులు ప్రభుత్వం దగ్గర లక్ష రూపాయల రుణం తీసుకున్నారు.

కార్మికులు నిర్ణయించు కున్నారు

నరాలలో ముగింపుకు ఉద్యోగార్హ కరానే చెప్పండోక, ఫ్యాక్టరీకి సమం వ్యవస్థమని చెప్పి ప్రభుత్వానికి యిచ్చినలసిన 8 నెలల జీతాలు ఎగ్గొట్టడానికి చేసిన కుట్రయిదే ఈ లాకౌట్ అని యూయెస్ ప్రకటించింది.

ఆంధ్రజాతికి అశోకమెహతా సవాలు

నిరాహారదీక్షతో ఉక్కు-ఫ్యాక్టరీ స్థాపన జరగదని అపహాస్యం

న్యూఢిల్లీ అక్టోబరు 30

నిరాహార దీక్షల దుష్ట్యా పబ్లిక్ రంగంలో నిర్మించే పరిశ్రమల స్థలాలను నిర్ణయించిదే ఆర్థికసౌలభ్యంఆనే విషయాన్ని పరిశీలించడానికి ఆస్కారం లేదంటూ, ప్రణాళికా మంత్రి అశోక్ మెహతా యీ రోజు విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ సాధనకు అఖిలాంధ్రావనిలో జరుగుతున్న విద్యార్థుల ఆందోళన ఉద్యమాన్ని, శ్రీ అమృతరావు నిరాహార దీక్షను అపహాస్యం చేశారు.

ముఖ్యమంత్రులు వీటిపరకు ఒత్తుంకాగల వనే అంశంపై ఆధారపడి పరిశ్రమల సాధారణంగా నెలకొల్పటం ఆనుగుణం దని, అదే సందర్భంలో పారిశ్రామికంగా వెనుకబడిన ప్రాంతాలను దృష్టిలో వుంచుకోవటం అనుగుణంయని అన్నారు.

ప్రజల్ని రెచ్చగొట్టి, నిరాహారదీక్షలకు ప్రజల్ని పురిగొల్పి, - వాటి ప్రాతిపదికపై పబ్లిక్‌రంగ పరిశ్రమల స్థలాలను నిర్ణయించటం జరిగితే ఆర్థిక సౌలభ్యం దృష్ట్యా ఏమస్యాలు పరిశీలించటంఅసాధ్య మవుతుందని అన్నారు.

యుద్ధోన్మాది జాన్సన్ కు మలేషియా ప్రజానిరసన

దేశవ్యాపితంగా జరిపిన ప్రదర్శనలను అణచడానికి పోలీసు అత్యాచారాలు, వందలాది అరెస్టు

కౌలాలంపూర్, అక్టోబరు 31

వియత్నాంలో అమెరికా దురాక్రమణ యుద్ధానికీ ఘాతుక కృత్యాలకూ నిరసనగా నేడిక్కడ దాదాపు మలేషియాలోని పట్టణా లన్నింటా బ్రహ్మాండమైన నిరసన ప్రదర్శనలు జరిగాయి

ప్రదర్శనలపై పోలీసులు బాష్పవాయువు ప్రయోగాలూ కాల్పులూ జరిపి 20 మందిని గాయపరిచారు.

ఈ కాల్పుల్లో ఒక యిపసుడు మరణించిన విషయం పాఠకులకు విదితమే.

కౌలాలంపూర్ నగరంలో నేటి మధ్యాహ్నం 5 వందలమంది ప్రదర్శకులు అమెరికా యుద్ధోన్మాద విధానాలను నిరసిస్తూ నగర మధ్యంలో ఊరేగింపు జరిపారు. అమెరికా సమాచార కార్యాలయంపై దాడి చేసి జాన్సన్ దాక సందర్భంగా ఏర్పాటు చేసిన అలంకరణలను, లోగోలను ధ్వంసం చేశారు. 'జాన్సన్ యుద్ధ నేరస్తుడా తిరిగిపో' 'సామ్రాజ్య వాదులారా, యుద్ధోన్మాదులారా తిరిగి పొండి' అంటూ వినాదాలు చేసిన పెద్ద పెద్ద బ్యానర్లను ప్రదర్శకులు ప్రదర్శించారు.

వీటిపై పోలీసు కాల్పులు జరపగా ఒక యువకుడు అక్కడికక్కడ మరణించాడు. (ఈ వార్తను నిన్ననే యిచ్చాం సం) దీనితో ప్రభుత్వ పోలీసు బలగాలు ఆటోమాటిక్ ఆయుధాలతో ట్రక్కుల నిండా ఆ ప్రాంతా నికి వచ్చి ప్రదర్శకులను చెదరగొట్టారు.

ఈ గోడవలో ఇద్దరు పోలీసులు సైతం గాయపడ్డారు. ఒకపోలీసు కానిస్టేబిల్ ప్రదర్శ కులను కాల్చబోయి తన పిస్తోలుతో తానే కాల్చుకొని గాయపడ్డాడు.

అనంతరం ప్రదర్శనలు అమెరికా మలేషియా ఏకాకాలను లాగివేసే అనేక నెండా స్తంభాలను, విద్యుద్దీపాలను ధ్వంసం చేశారు

ఈ కాల్పుల్లో మరణించిన యువకుని భౌతిక దేహాన్ని "సామ్రాజ్యవాద యుద్ధో న్మాదులారా మలేషియా నుండి వైట్‌లగండి" అన్ని నినాదం రాసిన బ్యానరుతో కప్పి ఒక గంటకుపైగా రోడ్డు ప్రక్క ఉంచారు.

జాన్సన్‌రాక సందర్భంగా నేషనల్‌మసీదు వద్ద కట్టిన స్వాగత తోరణాలను నేటి ఉదయం ఎవరో తగులబెట్టారని ప్రభుత్వం ప్రకటించింది.

భారీ ఎత్తున అరెస్టులు

ఈ ప్రదర్శన సందర్భంగా 126 మందిని పోలీసులు అరెస్టు చేశారు. ఇక్కడకు ఉత్త రంగా 250 మైళ్ళదూరంలోవున్న పెనాంగ్ రేవు పట్టణంలో వేలమంది ప్రజలు అమెరికా వ్యతిరేక ప్రదర్శనలు జరిపారు. వీరిని చెదర గొట్టడానికి పోలీసులు బాష్పవాయు ప్రయోగం జరిపారు. ఇక్కడికి ఉత్తరంగా 120 మైళ్ళ దూరంలోవున్న ఇపో పట్టణం లోను, దక్షిణంగా వందమైళ్ల దూరంలోవున్న మలక్కా పట్టణంలోనూ సైతం అమెరికా వ్యతిరేక ప్రదర్శనలు జరిగాయి. ఈ పట్ట ణాలు రెండింటిలో 20 మందిని పోలీసులు అరెస్టుచేశారు.

సింగపూర్‌లో 29 మంది అరెస్టు

సింగపూర్ నగరంలో ఎనిమిది ప్రాంతాల్లో అమెరికా వ్యతిరేక ప్రదర్శనలలో పోలీసులు తలపడి 29 మందిని అరెస్టుచేశారు.

వియత్నాంలో అమెరికా దురాక్రమణను నిరసిస్తూ సోషలిస్టు సంఘటన నాయకత్వాన నేడు నిరసన ప్రదర్శనలు జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన ఘర్షణల్లో కొందరు ప్రద ర్శకులు, పోలీసులు సైతం గాయపడ్డారు.

సోషలిస్టు సంఘటన సభ్యులు గత వారం తమ పార్లమెంటు సభ్యత్వాలకు రాజీనామా యిచ్చి పార్లమెంటుకోసంటే, వెలువల ఫీట్లోనే తమ ఆందోళన కొన సాగించగలమని ప్రకటించారు.

ఈ ప్రదర్శనలు జపగతాయని ఊహించి పోలీసులు గత వారంలోనే దేశవ్యాపితంగా అనేక మంది వామపక్ష పార్టీలవారిని నిర్బం ధించారు.

కాల్పులకు టుంకూ సమర్థన

పోలీసులు గత్యంతరంలేకనే అమెరికా వ్యతిరేక ప్రదర్శనలపై కాల్పులు జరిపా రని మలేషియా ప్రధాని టుంకూ అబ్దుల్ రహమాన్ నేడు ఒక ఎత్తికా సమావేశంలో సమర్థించుకొన్నాడు.

జాన్సన్ పర్యటన సందర్భంలో మలేషి యాలో స్వాగత మివ్వడానికి చేస్తున్న అలంకరణలన్నింటినీ గత అనేకరోజులుగా కమ్యూనిస్టు అనుయాయు ధ్వంసం చేస్తు న్నారా అని ఆయన అన్నాడు.

వియత్నాంలో అమెరికా దురాక్రమణను విరా మాన్ని మలేషియా పూర్తిగా సమర్థిస్తున్నదని ఆయన చెప్పుకొన్నాడు.

ఆఫ్రికా ఐక్యతా సంస్థ సభలో ప్రవేశానికి నుక్రుమా దరఖాస్తు

కైరో, అక్టోబరు 30

అడిస్ అబాబాలో ప్రారంభమయ్యే ఆఫ్రికా ఐక్యతా సంస్థ శిఖరాగ్రసభలో ఘనా, గినియా, మాలీ సమావ్య ఆధ్యక్షులు హాజరుకాని తనను పాల్గొన నివ్వవలసిందిగా ఘనా మాజీ అధ్యక్షులు నుక్రుమా దరఖాస్తు పెట్టినట్లు తెలుస్తున్నది.

ఈ ప్రాతినిధ్యాన్ని ఘనా సైనిక ప్రభు త్వం సవాలు చేయగలదని భావించబడు తున్నది. దేవటినుండిప్రారంభ సమావేశంలో ఈ ప్రాతినిధ్యం సమస్యపై ప్రతినిధుల్లో తీవ్ర వాదోపవాదాలు జరగ గలవని పరిశీలకులు భావిస్తున్నారు.

ముతక ధాన్యం ధర పెంపు

రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం

హైదరాబాద్, అక్టోబరు 31

అక్టోబరు 15 వ తేదీనుండి అక్కుళ్ళు, బరంగి ధాన్యాధరలను క్వింటాల్ ఒక్కింటికి రు. 2-50, రు. 3-00 ల చొప్పున పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం నిన్న ఉత్తర్వు జారీచేసింది.

అక్కుళ్ళు, యితర ముతకరకం ధాన్యాల ధర క్వింటాల్‌కు రు. 37 నుండి రు 41-50 లకు పెంచారు. ఆదేరకం బియ్యం టోపు ధర రు. 63-45 నుండి రు 65-79 కి పెరుగు తుంది. చిల్లర రు 44-45 నుండి రు 63-79 కి పెంచారు. కిలో ధర 69 పైసలు అయింది.

ఎన్నికల సర్దుబాట్లలో జాప్యం

రాష్ట్ర యస్. యస్. పి నాయకుని విచారం

హైదరాబాద్, అక్టోబరు 31

రాష్ట్రంలో ప్రతిపక్షపార్టీల మధ్య ఎన్ని కల సర్దుబాట్ల సంప్రతింపుల్లో జరుగుతున్న జాప్యం దురదృష్టకరమని చెబుతూ, రాష్ట్ర యస్. యస్. పి. ఛైర్మన్ శ్రీ టి. కె. ఆర్. కర్మ నిన్న ఒక ప్రకటన చేశారు.

సార్వత్రికసంత్ ర్వరలో యీ సర్దుబాట్లను పూర్తిచేద్దామని మేము చాలాప్రయత్నించాం దురదృష్టవశాత్తు యీ కృషి ఒక కొలిక్కి రాలేదు. అయినా యిందుకోసం జరిపే కృషి ని కొనసాగించవలసిందిగా కృతనిశ్చ యంతోవున్నామని ఆయన తమ ప్రకట నలో తెలియజేశారు.

ఈ పరిస్థితిలో వివిధ నియోజక వర్గాల నుండి తమ పార్టీ టిక్కెట్‌పై పోటీ చేయగోరే అభ్యర్థులు, తమ దరఖాస్తులను, నవంబర్ 15 వ తేదీలోగా తమ రాష్ట్ర పార్టీ కార్యాలయానికి అందజేయాలని ఆయన కోరారు.

ఆజాద్ తపాలచిత్ర నవంబర్ 11 న విడుదల

న్యూఢిల్లీ, అక్టోబరు 31

సుప్రసిద్ధ విద్యావేత్త, మాజీ కేంద్ర విద్యామంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ స్మారక తపాలాబిళ్ళను తంతి తపాలా శాఖ వారు నవంబరు 11వ తేదీన విడుదల చేయ బోతున్నారు.

ఆదే రోజున ప్రముఖ పతాకాధ్యులు, సంఘ సంస్కర్త అయిన స్వామీ రామతీర్థ స్మారక తపాలా బిళ్ళకూడా పరోకటి విడు దల చేస్తున్నారు

శ్రీ చెన్నారెడ్డితో ఆటోనగర్ పరిశ్రమ దారుల భేటి

విజయవాడ అక్టోబరు 31

విజయవాడలో నిర్మించబడుతున్న ఆటో నగర్‌లోని పరిశ్రమల ప్రతినిధులు నిన్న ఉదయం రాష్ట్ర ఆర్థిక, పరిశ్రమల శాఖల మంత్రి శ్రీ చెన్నారెడ్డిని కలుసుకున్నారు. తమ యినిట్లను వ్యాపార వ్యవహారాలకు సంబంధించిన సమస్యలపై చర్చించారు.

ఈ సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని వారు మంత్రిని కోరారు.

కృష్ణా బ్రాంచిలో ఆర్. టి. సి పనివారి సమ్మె సంసిద్ధత

యూనియన్ బ్రాంచి కౌన్సిల్ నిర్ణయం

విజయవాడ, అక్టోబరు 31

రూపాయి విలువ తగ్గించబడినందున, కరవు పెరిగాయి గనుక, ఆ మేరకు కార్మి కుల వేతనాలు పెంచవలసిన ఆవశ్యక కార్పొ రేషన్‌పై పుంచంటూ కనీస 15 కోరి కల సాధనకు ఒకరోజు సమ్మె చేయాలని ఎ. పి. యస్ ఆర్. టి. సి ఎంప్లాయీస్ యూనియన్ కేంద్ర కమిటీ చేసిన నిర్ణ యాన్ని నిన్న సాయంత్రం శ్రీ బలసాని సుబ్బడేవ్ అధ్యక్షతను జరిగిన యిక్కడ కృష్ణాబ్రాంచి కౌన్సిలు హృదయ పూర్వ కంగా బలపరుస్తూ ఏకగ్రీవంగా తీర్మా నించారు. గత మేనెలలో కరువుభత్యం, బోనస్సు వగైరాలపై జరిగిన అగ్రిమెంటును విపరిస్తూ, ఒకరోజు సమ్మె ఏలువు కారణా లను, సమ్మె నోటీసులో ఉదహరింపబడిన అంశాలను యూనియన్ కార్యదర్శి శ్రీ వై. వి. రావు వివరించారు. సభకు అన్ని డిపోలు, ఆర్. టి సి వర్క్‌షాపుల నుండి ప్రతినిధులు కౌన్సిలు సభ్యులు పెరిగి హాజరయ్యారు. బ్రాంచి కార్యదర్శి శ్రీ టి. వెంకటేశ్వరరావు ఎజండాను ప్రవేశపెట్టి, తర్వాత, తీర్మానా లను సభవారిముందుంచగా, వాటిని చర్చించి ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది.

ఒకరోజు సమ్మె నిర్వహణకు ఆవసర మైన వలంటీరు దళాన్ని నిర్మించుకోవాలని, సమ్మె నిధి వసూలు చేయాలని, సమ్మెను భగ్నం చేయుటకు ఐ. యన్. టి. యు. సి. యూనియన్, కాంగ్రెసు నాయకుల ప్రయ త్నాలను తీవ్రంగా ప్రతిఘటించాలని నిర్ణ యించబడింది.

2. క్వాజుయల్ విధానాన్ని రద్దుచేయు టకు అంగీకరించిన కార్పొరేషన్, పూర్తిగా రద్దుచేయుటకు పూర్వికర్యలు తీసుకోనందుకు డ్రైవర్లు, కండక్టర్లపై రిప్రైసెర్ విధానాన్ని ఆక్రమంగా ప్రవేశపెట్టి, వారికి తక్కువ జీతాలు, భత్యాలు సౌకర్యాలుకల్పించిన కార్పొ రేషన్ చర్యనుతీవ్రంగాఖండించుటయు, ఈనెల 26వ తేదీనుండిఅన్నిడిపోలవద్దఆందోళనకారిగా నిరాహార దీక్షకు దిగిన రిప్రైసర్లు తదితర కార్మికుల పోరాటాన్ని అభినందించుటయు, తక్షణమే రిప్రైసర్లను, క్వాజుయల్ సిబ్బందిని పర్మినెంటు చేసి వారందరికి పర్మినెంటు సదుపాయాలు కల్పించాలని కార్పొరేషన్‌ను కోరుతూ తీర్మానించింది.

3. సెంట్రల్ వర్క్‌షాపులో వలెనే రీజనల్ వర్క్‌షాపులోను, సైకిల్ రీసైక్లింగ్ షాపులోను కార్మికులకు ఉత్పత్తిబట్టి ఇన్ సెంటివ్ (ప్రోత్సాహక) బోనస్సు పథకాన్ని వెంటనే అమలు జరపాలి.

4. కృష్ణా డివిజన్‌లో దీర్ఘకాలంగా క్యాజుయల్ వద్దతిస్తి పనిచేస్తున్న ఆర్టీకాన్స్ పంపుఫిట్టర్లు, స్వీపర్లను తక్షణం పర్మినెంటు చెయ్యాలి.

5. రీజనల్ వర్క్‌షాపులో గత జూన్ నెలలో అక్రమంగా నస్పెండు చేయబడ్డ జమా లుద్దీన్, శర్మగారలనువెనువెంటనిరిపినేసేం కోసు పూర్తిచేయక వారినివర్కు మేసేజరు కక్షతో ఆర్టిక, తదితర యిబ్బందులను గురిచేయ టాన్ని తీవ్రంగా నిరసిస్తూ, వారిపై మోప బడిన నేరాలు రుజువు కానందున, నస్పెన్షన్ ఉత్తర్వులు తక్షణం రద్దుచేసి, వారిని పని లోనికి తీసుకోవాలి

6. ట్రైర్ షాపులో లోగడనుండి పని చేస్తున్న వారిని నిర్లక్ష్యంచేసి, కొత్తగా తీసు కుంటున్న వారిని పర్మనెంటుచేయటాన్ని ఎరనిస్తూ, సీనియారిటీ ప్రకారంగాపర్మనెంటు ఖాళీలను పూర్తిచేయాలని ట్రైర్‌షాపు డీ, వి. సి, ని యీ సమావేశం కోరుతున్నది

7. విజయవాడ మెకానికల్ వోర్మన్ శ్రీ సూర్యనారాయణ యిటీవల కాంగ్రెస్‌వారి ఓటరేగింపులోను, సభలలోను, పాల్గొని, ఐ. యన్. టి. యు సి యూనియన్ మీటింగు గులుకూడ హాజరై, ఎంప్లాయీస్ యూని యన్‌పై కక్షతో వ్యవహరించి, దెబ్బతీయు టకు ప్రయత్నించుకున్నాడని. యీ విష యాన్ని దాధ్యులైన అధికారులు తక్షణం విచారణ జరిపి, ఆయనపై తీవ్ర చర్యలు తీసుకోవాలన్నదిగా కృష్ణా డివిజన్ డీ, వి. సి. గారిని కోరారు.

8. ట్రాన్స్‌పోర్టు వర్కర్సు వర్టం ప్రకారంగా డివిజన్‌లోని అన్ని డిపోలలోను కార్మికులకు తక్కువ ధరలకు ఉపాహార ములు, భోజనం వగైరాలు కార్పొరేషన్ సరఫరా చేయించాలని, అందుకు తక్షణ వర్యలు తీసుకోవాలని కృష్ణా డివిజన్ డి.వి.సి.ని కోరుతూ, దందుకు న్యారేజీలో ఏని వారికి భోజనం చేయుటకు వసతి (టిపిన్ షెడ్) ఏర్పాటు చేయాలని కోరుతూ తీర్మా నించారు.

9. విశాఖలో ఉక్కు ఫాక్టరీ నిర్మించ గలమని ప్రకటించుకుండా, ఆంధ్రుల న్యాయ మైన కోర్కెను మన్నించమంటూన్న కేంద్ర ప్రభుత్వ మొండివై ఖరిని ఖండించుటయు, దాని సాధించుటకు వ్రమత్తం ఆంధ్రులో జరుగుతున్న పోరాటాలను బలపమ్తూ, పరిస్థితులు విషమించక ముందే కేంద్రం ప్రకటన చేయాలని కోరుతూ తీర్మానించారు

కంఫర్టర్లకు ప్రమోషన్‌కొరకు ఏర్పరిచే ఎగ్జామినేషన్ వల్లకాలను తెలుగులో యివ్వాలని,తెలుగులో నిర్వహించాలని డి వి సి ని కోరుతూ తీర్మానించారు.

కొత్తగూడెంలో రిప్రైసర్లు నిరశనదీక్ష

కొత్తగూడెం, అక్టోబరు 30

ఆర్. టి. సి. ఉద్యోగుల యూనియన్ సెలవునంపరాని కొత్తగూడెంలో ఈనెల 26 నుండి రిప్రైసర్ కంఫర్టర్లు. డ్రైవర్లు జట్లు జట్లుగా నిరాహారదీక్ష ప్రారంభించారు. ఇప్పటి వరకు నిరాహారదీక్ష జరిగిన వారి పేర్లు శ్రీయుతులు వి. రామణం, కె. మొయి

ఘనాలో 19 మంది గినీ అధికార్లబంధీ

ఆఫ్రికా ఐక్యతాసంస్థ సభకువెళ్లలేకున్న ప్రతినిధులపైఘనాసైనికముఠా అఘాయిత్యం

ఆక్రా, అక్టోబరు 31

అడిస్ అబాబాలో నేడు ప్రారంభమయ్యే ఆఫ్రికా ఐక్యతా సంస్థ మంత్రివర్గస్థాయి సభకు హాజరుకావడానికి వెళుతున్న గినీ విదేశాంగ మంత్రినీ, మరో 18 మంది ఉన్నతాధి కార్లనూ ఘనా ప్రభుత్వం నిన్న హామీ బందీలుగా పట్టుకొన్నది

దానికి ప్రతిగా గినీలోని అమెరికా రాయబారి కాబిన్‌సన్‌ను గినియా అధికారులు గృహ నిర్బంధంలో వుంచారు

ఘనా మాజీ అధ్యక్షులు నుక్రుమా సైనిక్ నిర్వహిస్తుండగా ఈ సంవత్సరం ఫిబ్రవరిలో అమెరికా సామ్రాజ్య వాదుల తోడ్పాటుతో ఘనా సైనిక ముఠా తిరుగుబాటు జరిపి అధి కారం చేజిక్కించుకొన్న విషయం పాఠకు లకు విదితమే.

నాటి నుండి నుక్రుమా గినియాలో వుంటు న్నారు. దీనికి ప్రతిగానే ఘనా అమెరికా సామ్రాజ్య వాదుల తోడ్పాటుతో ఆఫ్రికా ఐక్యతా సంస్థ మహాసభనే విచ్ఛిన్నం చేసేందుకై ఈ ఘాతుకవర్యకు ఒడిగట్టింది.

అడిస్‌అబాబాలో నేడు ప్రారంభం కావు తున్న ఆఫ్రికా ఐక్యతాసంస్థ (ఓ. ఎ. యు) మహాసభ నన్నా హా ర స మా వే శా నికి హాజరౌతున్న గినియా ప్రతినిధివర్గం అమెరికా విమానంలో గతరాత్రి ఘనా మీదుగా ప్రయాణిస్తుండగా ఆక్రా విమానాశ్ర యంలో ఘనా ప్రభుత్వం వీరిని హామీ బంది దాగా పట్టుకొన్నది. ఘనా తీసుకొన్న ఈ వర్యతో దౌత్యవర్గాలలో తీవ్రమైన కల్లోలం రేగింది. అడిస్ అబాబా చేరుతున్న ఆఫ్రికా దేశాల ప్రతినిధి వర్గాలకో దిగ్భ్రమ వ్యాపిం చింది.

ఈ విషయాన్ని గురించి ఘనా సైనిక ముఠా నాయకుడు లెఫ్టినెంట్ జనరల్ జోసెఫ్ అంక్రహ్ వర్షించే నిమిత్తం ఇథియోపియా న్యాయశాఖ మంత్రి ఆక్రాకు వచ్చాడు. ఘనా ఒడిగట్టిన ఈ ఘాతుక వర్యతో ఆఫ్రికా ఐక్యతా సంస్థ సామావేశంలో పాల్గొనే ప్రతి నిధులో గందరగోళం. దిగ్భ్రమ వ్యాపింప డంతో ఇథియోపియా చక్రవర్తి హెయిలీ సెలాసీ ఈయనను ఆక్రా నంపాడు.

అడిస్‌అబాబాలో ఆఫ్రికా దేశాల శీఖ రాగ్రసభ శుక్రవారం ప్రారంభమౌతుంది. ఈ సభకు నన్నాహాలుచేసే నిమిత్తం విదే శాంగ మంత్రుల స్థాయిలో నేడు సమావేశం ప్రారంభంకావలసి వున్నది.

ఘనా వాదన

తాను నిర్బంధించిన గినియా అధికార్లపై ఎలాంటి బలప్రయోగం జరపడంలేదనీ, వారిని అత్యంత ప్రధానమైన వ్యక్తులుగానే మాస్తున్నామనీ, వారిని జైలులో పెట్టలేదనీ ఘనా ప్రభుత్వం తన దుష్టవర్యను సమర్థించుకుంటూ వాదిస్తున్నది.

ఘనా తిరిగి రావాలనుకుంటున్న వంద మంది ఘనా పౌరులను గినియా ప్రభుత్వం వదలిపెట్టే తాము వీరిని విడిచిపెడతామని షరతు విధిస్తున్నది.

ఈవిషయమై ఘనా విదేశాంగ మంత్రిత్వ శాఖ గతరాత్రి ఒక ప్రకటనచేస్తూ గత ఫిబ్ర వరిలోఘనాలోతమపుగుడాబుశిపినను,క్రూమాను వదవీచ్యుతుడ్నీ చేసిన పిమ్మట గినియా ఘనా పట్ల విద్రోహవైఖరిని అవలంబిస్తున్నదని, నుక్రూమాకు సహాయం చేస్తున్నదని పేర్కొన్నది.

గినియా అధికారులను ఈ విధంగా నిర్బంధించడం అంతర్జాతీయ సవర్తనా నియ మాలకు విరుద్ధమేనని ఘనా అంగీకరిస్తున్నది అయితే తమ దేశ భద్రతకు అవసరమైనం దునే తాని చర్యకు పాల్పడినట్లు ఇక్కడ విదేశ రాయ్యవర్గాలవారికి నవ్వజెప్ప యత్ని స్తున్నది

నుక్రుమాతోపాటు గినియా వెళ్ళినవారిని నుడ్డీన్, మహమ్మద్ అబ్దుల్‌ఖుద్దీన్, బి. రామ సింగ్, ఏ. యస్. పి. రావు, బషుషీదీన్, అప్పారావురెడ్డి. యస్. నాగన్న, ఆర్.యస్. బి. అమృతం, పి. బి. రామచంద్ర్.

నిరాహారదీక్ష నవంబరు 2వ తేదీవరకు కొనసాగుతుంది,

ఆర్. టి. సి. రిప్రైసర్ల నిరాహారవ్రతం

గుంటూరు, అక్టోబరు 31

ఎ. పి. యస్. ఆర్. టి. సి. ఎంప్లాయీస్ యూనియన్ ఆదేశానుసారంగా గుంటూరు డిపో కమిటీ అధ్యర్యానరిప్రైసర్ కంఫర్టర్లను, డ్రైవర్లను పర్మినెంటుచేయాలని, సమాన మైన జీతభత్యాలు, యితర సౌకర్యాలు కల్పిం చాలని కోరుతూ, యినెల 26 వ తేదీనుండి కార్మికులు గుంటూరు డిపోఎదుట నిరాహార ప్రారంభించారు.

26-10-68 శ్రీ యుతులు ఏ పీతరాజు, పి యస్. రాములునాయుడు;

27 వ తేదీ: శ్రీ యుతులు పి. సుబ్బారావు, బి యస్. నరసింహం.

28 వ తేదీన శ్రీయుతులు జి సుబ్బారావు పి. యస్. నారాయణ డి వి. యస్ సాయిబాబా యస్.సుహమ్మద్ బాబా;

21 వ తేదీన: శ్రీ యుతులు కె. కృష్ణ మూర్తి, పి. వెంకట్రామయ్య, బి. వెంకటే శ్వరరావు, జి. నాంచారయ్య, పి. వి. సుబ్ర హ్మణ్యం ఇ. రామారావు

30 వతేదీన. యస్. బాబూరావు కె. గంగయ్య ఎ. నాగేశ్వరావు, కె. కృష్ణమూ ర్తి ఆర్. నాగేశ్వరరావు, బాబూరావు 31 వ డేదీన. శ్రీయుతులు వి. యం రావు యస్, వి, రత్నం, బి. బసవయ్య, వై. వి. రాఘవయ్య,గోపాలం, ధనం జయప్రకాష్లు.

(ని.వి.)

గినీలో అమెరికా రాయబారి నిర్బంధం

వాషింగ్టన్, అక్టోబరు 30

గినియాలోని అమెరికా రాయబారి రావిన్‌సన్‌ను గినియా అధికారులు గృహ నిర్బంధంలో వుంచినట్లు అమెరికా విదేశాంగ శాఖ నేడిక్కడ ప్రకటించింది. దీనికి అమె రికా ప్రభుత్వం గినియా ప్రభుత్వానికినిరసన తెలిపింది.

న్యూయార్క్‌లో కమ్యూనిస్టు పత్రికఆఫీసు ప్రేల్చివేతకు కుట్ర

భారీ ఆయుధ సామాగ్రితో సహా 15 మంది కుట్రదార్ల అరెస్టు

న్యూయార్క్, అక్టోబరు 30

న్యూయార్క్‌లోని కమ్యూనిస్టు వార్తాపత్రిక 'వర్కర్' కార్యాలయాన్ని ప్రేల్చివేయడానికి సంసిద్ధులైన 15 మంది అభి వృద్ధి నిరోధక మితవాద పార్టీలవారిని వారి ఆయుధాగారంతో సహా పోలీసులు పట్టుకొన్నారు

వీరు కమ్యూనిస్టుపార్టీ వత్రిక కార్యా లయాన్నీ, గ్రామీణ ప్రాంతాల్లోనున్నవీరి విహార కేంద్రాలను ప్రేల్చివేయడానికి కుట్ర జరిపారని, దీనిని ప్రే ల్చి వే యడా కూ తమ పుంటగా అరెస్టుచేయబడ్డారని జిల్లా అటార్నీ నేడిక్కడ చెప్పారు.

ఈ ప్రాంతంలో ఇంతకు ముందెన్నడూ ఇంత పెద్ద సంఖ్యలో మారణాయుధాలూ మందుగుండు సామగ్రినీ పట్టుకోవడం జరగ లేదని ఆయన అన్నాడు.

పదిరకాల రౌండ్లను వరిపోయే మందు గుండు సామగ్రి. 150 రైఫిళ్ళు. 11 మర తుపాకులు, 10 కేబులు తుపాకిమందు, రె డు మో ర్టార్లు, రెండు బజూకాలు, దాదాపు ప్రేల్చడానికిఉపయోగపడేసామానులుగలంద లాది నాటికలను ఇంకా అత్యధిక సంఖ్యలో ఇతర ఆయుధాలను పట్టుకొన్నట్లుతెలిపాడు.

క్వీన్ ప్రాంతంలో అర్ధరాత్రిపిన 8 గుం కమ్యూనిస్టులనూ అతివాద సంస్థ లను ధ్వంసంచేయడానికి ఏర్పడిన సాయుధ వ్యక్తుల సంస్థ "పైరూట్‌మెన్" సభ్యులని ఆయనవేర్కొన్నాడు. ఈసంస్థ అమెరికాలో జాక్యాంహంకార సంస్థ అయిన జాన్ బిర్చ్ సొసైటీకి అనుబంధసంస్థ. కానీదీనితో తమకు సంబంధం లేదని వారు నిరాకరిస్తున్నారు.

ఈ కుట్ర విషయంలో గత జనవరినుండి 160 మంది పోలీసు అధికార్లు దర్యాప్తు చేస్తున్నారని, ఆటార్నీ చెప్పాడు. ఈ సంస్థ నేడు21 మందితో 7 గురు ఒక్కొక్కరుగా మీరు చదివిన కమ్యూనిస్టు పత్రికకార్యాల యాన్ని ప్రేల్చి వేయడానికి వచ్చినట్లు ఆయన అన్నాడు.

విధ్వంసక కార్యకలాపాలు జరిపే నిమి త్తం వీరు ఈ ఏడాదిలోనే ఈ పత్రిక కార్యాలయం ప్రక్కనగల మన్‌హటన్ ప్రాంతంలో ట్రాపిక్ దీపాలను ధ్వంసం చేశారని ఆయన అన్నాడు.

గత మానంలోనే వర్కర్ ఈ పత్రిక కార్యాలయంపై రెండుసార్లు బాంబుల ప్రయోగం జరిగిన విషయం పాఠకులకు విదితమే.

ఈ మాసు విధ్వంసాలను తాము గుర్తించలేనీ కానీ అవి న్యూయార్క్, న్యూజెర్సీ, కొన్నెక్టికట్‌లలో వున్నాయని ఆయన అన్నాడు.

ఈ"పైరూట్‌మెన్"సంస్థ రూయ్రపాంత దైరెక్టరును న్యూయార్క్‌రాష్ట్రంలో అరెస్టు చేయరుంబిసిన్నారు.కానీ ఆరుని పేరును చెప్పడానికి ఆయన నిరాకరించాడు.

రేషనింగ్ ఆఫీసులో సుబాస్తా హారాస్మరణం

హైదరాబాద్, అక్టోబర్ 31

హైదరాబాద్‌లోని సీపీ రేషనింగ్ ఆఫీ సులో పని చేస్తున్న కే యస్. సుబ్బారావు (51 సం) నిన్న తమ కార్యాలయంలో ఎని మూడుపంటల అక్కడే హఠాత్తుగా మరణిం చాడు. ఈయన అప్పర్‌డివిజన్ గుమాస్తా.

మిహిర్‌సేన్ ఈత తిరిగి ప్రారంభం

పనామా, అక్టోబరు 30

భారత ఈతగాడు శ్రీ మిహిర్‌సేన్ పనామా కాలువను ఈమధ్య కడుపుతో వొచ్చివల్ల నిన్న ఆస్పత్రిలో చేర్చబడిన విషయం పాఠ కులకు విదితమే.

3 గంటలపాటు వాస్తి విశ్రాంతి తీసు కొన్న అనంతరం ఆరడుగు లోతిగి తన సాహస యాత్రను ప్రారంభించబడిన ఈ ఉదయం సిద్ధపడ్డాడు. అతను నిన్న ఈత ఆపిచేయ బడిన దగ్గరుండి ప్రారంభిస్తాడు. అతడు ఈ రాత్రికిగ్గొల్లాడో ప్రవేశ్తానని తలుస్తున్నాడు.

నేరు తన సాహస యాత్రను సోమవారం నాటు పూర్తిచేయగలనని తలుస్తున్నాడు.

హృద్రోగ నిపుణుల ప్రపంచ మహాసభ

రాష్ట్రపతి ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, అక్టోబరు 30

రాష్ట్రపతి రాధాకృష్ణ హృద్రోగ నిపు ణుల ఐదవ అంతర్జాతీయ మహాసభను నేడిక్కడ ప్రారంభించాడు.

ఈ మహాసభలో 45 దేశాలనుండి వచ్చిన వైద్యప్రముఖులు పాల్గొంటున్నారు. కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి శ్రీమతి సుశీలా నయ్యర్ స్వాగతోపన్యాసం చేశారు

రాష్ట్రపతి తమ అధ్యక్షోపన్యాసంలో ప్రాచీన ఆయుర్వేదవైద్యం విశిష్టతను ప్రస్తా వించి, మన పూర్వీకులు ఆరోగ్యమే మహా భాగ్యమని భావించారనీ, తదనుగుణంగా ఆరోగ్య సాధనను కృషి చేశారనీ చెప్పాడు. మన పూర్వీకులు రోగనిదానం కంటే, ఆరోగ్య రక్షణకే అధిక ప్రాధాన్యత యిచ్చారు. నాటికీ నేటికీ ప్రపంచంలో చాలా మార్పు లొచ్చాయి. ఈ నాడు రోగనిదానం చికిత్స ప్రధానమైంది. ఈ స్థితిలో మనం అభివృద్ధి చెందిన పాశ్చాత్య దేశాలనుంచి నేర్చుకోవలసింది చాలాపుంది అని ఆయన చెప్పాడు.

సభ యేర్పాట్లలో అవ్యవస్థ

మహాసభ ప్రారంభోత్సవానికి హాజరు దానమై వచ్చిన చాలామంది ప్రాతినిధులు సభా ప్రాంగణంలోకి ప్రవేశం లభించలేదు.

సభలో యేర్పాట్లు సరిగాలేక విదేశాల నుండి వచ్చిన చాలామంది ప్రతినిధులు, విదేశ దౌత్య కార్యాలయాలవారు సభను పెద్దలనే నిలిచిపోయారు.

లఘు పరిశ్రమలసంస్థ వ్యవహారాలపై సమీక్షకు కమిటీ

మద్రాసు, అక్టోబరు 29

కేంద్ర లఘు పరిశ్రమల సంస్థ నిర్మాణ వ్యవహారాలు దాని నిధులను, అధికారా లను గురించి సమీక్షించేందుకు 11 మందితో ఎగువ ఒక కార్యాత్మక కమిటీని కేంద్ర ప్రభుత్వం నియమించింది

ఈకమిటీకి మద్రాసు పరిశ్రమల మంత్రి ఆర్. వెంకట్రామన్ చైర్మన్‌గాను, లఘు పరిశ్రమల డైరక్టర్ జనరల్ యస్.వి యస్. శర్మ కార్యదర్శిగాను వుంటారు.

భారతదేశంనుండి దొంగచాటుగా రవాణా అయిన 2½ లక్షల రూపాయిల విలువచేసే వస్త్రాలను కొలంబోలో సింహళ ప్రభుత్వ అధికారులు పట్టిపేశారు.

పంజాబ్ లేఖ

(2 వ పేజీ తరువాయి)

జరగాలని కేంద్రం ఆదేశించింది. ఇందువల్ల ఎన్నోఅన్యాయాలు జరిగాయి.

ఎందాకు రాష్ట్రంలో అధికసంఖ్యాక సంఘాలీ భాష మాట్లాడే వారిలో రాడాటు కొట్టిపాటి సిక్కులుయినా వున్నాడు. దీంతో తారాసింగ్ సిక్కులకు స్వయంనిర్ణయాధి కారం యివ్వాలనీ, సబాయిన్వాలనీ ఎనారం భించాడు. అలానే హిందూమత నాయకులు అల్పసంఖ్యాక హిందువులపు ప్రత్యేక హక్కులు యివ్వాలని కోరవచ్చు. లోఁ భూయిష్టమైన 1961 జనాభా లెక్కలను ప్రాతిపదికగా తీసుకోవడంవల్ల యీ అనర్థా లన్నీ పర్యవ్తాయి. పంజాబీభాష మాట్లాడే వారికి వ్యతిరేకంగా హిందీ మాట్లాడేవారిని ఉపయోగించుకోడానికి వీలుగా మాత్రమే యిలా చేశారు.

దేశభక్తులకు కేంద్రం

ఏమైనా పంజాబులో విచ్ఛిన్నశక్తులకంటె ప్రజలలో ఐక్యత బలంగా వుంది. నూతన పంజాబు రాష్ట్రంలో ఆతీయవిమర్శకి పోరా టంలోను, స్వదేశీ సంస్థాన పోరాట ఉద్యమంలోను పాల్గొన్న కేంద్రాలు అనేకం ఉన్నాయి ఇక్కడే అనేక కాలేజ